


TGTEL/2026/A1889

# హైదరాబాద్ మిర్రర్

ప్రతి ఉదయం.. జన హృదయం

ఎడిటర్ & పబ్లిషర్ : మాకం గంగాధర్ సంపుటి : 01 సంచిక :69 09 మంగళవారం, జూన్ 2026 వేల : 5/-

Circulation : Hyderabad, Rangareddy, Nalgonda, Yadadri Bhuvanagiri, Suryapet, Mahabubnagar, Khammam, Nizamabad, Sangareddy, Adilabad




## ఎబోలా వ్యాప్తిపై ఆరోగ్య శాఖ అప్రమత్తం

విదేశీ ప్రయాణికులు రాకపై ప్రత్యేక నిఘా

ఎబోలా లక్షనాలు ఉంటే గుర్తించి గాంధీకి తరలింపు

వ్యాధి లక్షణాలు ఉంటే సమాచారం ఇవ్వాల్సిందే

అధికారులతో సమీక్షించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర

హైదరాబాద్,జూన్8హైదరాబాద్ మిర్రర్



కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో.. రాష్ట్రంలో చేపట్టిన ముందస్తు జాగ్రత్తలు, పర్యవేక్షణ చర్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, ఎమర్జన్సీ రెస్పాన్స్ సిస్టమ్, తదితర అంశాలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సెక్రటేరియట్‌లో సమీక్ష చేశారు.

వివరాలు 2లో

## తొలి దశలో 8 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధి



### టూరిజంకు కొత్త రూట్ మ్యాప్ సిద్ధం

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూప్లలి కృష్ణారావు

హైదరాబాద్,జూన్8హైదరాబాద్ మిర్రర్

తెలంగాణ టూరిజంకు కొత్త రూట్ మ్యాప్ సిద్ధం చేశామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూప్లలి కృష్ణారావు వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లో పర్యాటక శాఖ ఉన్నతాధి కారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు.

వివరాలు 2లో

## బొగ్గు దిగుమతలును తగ్గించేయత్నం

బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా భారత్

మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు

ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు

గత 12 ఏళ్లుగా ప్రధాని మోడీ నిరంతర కృషితో పురోగతి

కోల్ రంగంలో సంస్కరణలతో ఐదులక్షల మందికి ఉపాధి

క్రిటికల్ మినరల్స్ కోసం అర్జెంటీనాతో ఒప్పందం

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



02

## రాష్ట్రంలో పాఠశాలలను కుదించే కుట్ర

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కవిత

హైదరాబాద్,జూన్8హైదరాబాద్ మిర్రర్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సమీకృత పాఠశాలలు నిర్ణయంపై టిఆర్ఎస్ చీఫ్ కె.కవిత మండి పడ్డారు. రాష్ట్రంలోని 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు సిఎం ప్రకటిం చడం తీవ్ర అభ్యంతరకరమని సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉన్న ఈ నిర్ణయం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా సిఎం కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదని మండిపడ్డారు.

వివరాలు 2లో

## మెట్రో, మూసీ ప్రక్షాళనకు ఎందుకు అడ్డుకుంటున్నారు

- రాష్ట్ర అభివృద్దిని అడ్డుకుంటూ..గుజరాత్‌కు గులాంగిరి
- సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలపై మండిపడ్డ సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్8హైదరాబాద్ మిర్రర్

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ..గుజరాత్‌కు ఇంకెన్నాళలు గులాంగిరి చేస్తారని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రోకి కేంద్రం నుంచి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ నిధులు ఎందుకు తీసుకురారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు.

వివరాలు 2లో



## తెలంగాణలో 'నాలెడ్జ్' విప్లవం

సంక్షేమ రాజ్య నిర్మాణం.. ప్రజాప్రభుత్వ లక్ష్యం

రూ.110 కోట్లతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్

రూ..25 కోట్లతో ఎస్సీ హాస్టల్ పునరుద్దరణ

ఉద్యోగాల నోటిఫికేషన్లతో పాటు ఉచిత డిజిటల్ కోచింగ్

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,జూన్8హైదరాబాద్ మిర్రర్



ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించేదిశగా కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. లోయర్ ట్యాంక్ బండ వద్ద రూ.110 కోట్ల అంచనాలతో నిర్మించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, నింబోలి అడ్డా వద్ద రూ. 25 కోట్ల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్ కు సబంధించి స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ రెండు భవనాలకు సంబంధించి ఆర్థిక, పాలనపారమైన అనుమతులు మంజూరయ్యాయని భట్టి విక్రమార్క తెలిపారు.

వివరాలు 2లో

## మహిళల ఆర్థిక సాధికారతకు చారిత్రక మైలురాయి

మహిళా శక్తి మహాసభకు సర్వం సిద్ధం

మహిళా శక్తి మహాసభను విజయవంతం చేయండి

రాష్ట్ర మహిళలకు మంత్రులు సీతక్క , పొన్నం ప్రభాకర్ పిలుపు



హైదరాబాద్,జూన్8హైదరాబాద్ మిర్రర్

తెలంగాణ మహిళా సాధికారత చరిత్రలో మరో సువర్ణ అధ్యాయానికి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదిక కానుంది. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ నిర్వహిస్తున్న 'మహిళా శక్తి మహాసభ'కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

వివరాలు 2లో

## మోడీ పాలనతో చిక్కుల్లో దేశం




- సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు
- రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

న్యూఢిల్లీ,జూన్8హైదరాబాద్ మిర్రర్

ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమా వేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు.

వివరాలు 2లో

## కలిసికట్టుగా ఉంటేనే నిలబడతాం



### బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుదాం

### కూటమి పార్టీలకు రాహుల్ పిలుపు

న్యూఢిల్లీ,జూన్8హైదరాబాద్ మిర్రర్

కలిసికట్టుగా ఉంటేనే నిలబడతామని, విడిపోతే పడిపోతామని లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయాన్ని భాగస్వామ్య పార్టీలు గుర్తెరిగి, ప్రధాన రాజకీయ ప్రత్యర్థి బీజేపీ నుంచి ఎదురయ్యే సవాళ్లను కలిసికట్టుగా ఎదుర్కోవలసిన అవసరం ఉందన్నారు. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూట్ క్లబ్‌లో సోమవారంనాడు జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు.కూటమి పార్టీలు ఒకరిపై మరొకరు పైచేయి సాధించాలని అనుకోకుండా కలిసి కట్టుగా బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలని, బీజేపీ నుంచి దేశాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. 'ఓటు చోరీ' వంటి పలు అంశాల విషయంలో భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం లోపించడం, కూటమిలో భాగస్వామ్యం కలిగిన కొన్ని పార్టీలు సైతం కాంగ్రెస్‌పై తరచు విమర్శలు చేస్తుండటంపై రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేసారు.

వివరాలు 2లో

## విజేత జట్టు ని అభినందించిన శంషాబాద్ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు ముడవత్ గణేష్ నాయక్ - కేతావత్ గణేష్ నాయక్

**శంషాబాద్. జూన్ 8. హైదరాబాద్ మిర్రర్**

పెద్దతుప్ర తండా లో నిర్వహించిన పి పి ఎల్, సీజన్ 4 లో తాను స్పాన్సర్ చేసిన జట్టు టైటిల్ సాధించి విజేతగా నిలవడం పట్ల మాజీ ఉప సర్పంచ్ కేతావత్ సాత్విక్ నాయక్ సంతోషం వ్యక్తం చేశారు. జట్టు విజయం సాధించి విజయకేతనం ఎగురవేసిందని తెలిపారు. ఈ జట్టు తరపున సభ్యులు చందు, సోనూ,సిద్ధు, పకీరా,రాకేష్,భాస్కర్,భరత్,గణేష్,ధర్మ,దేవదాస్,అర్జున్ పలు సభ్యులు మంచి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి విజయం అందుకున్నారు. ఈ కార్య క్రమంలో వార్డ్ సభ్యులు కేతావత్ సాలి గణేష్ నాయక్,వర్త్య శైలజ రామదాస్ మాజీ వార్డ్ సభ్యులు రామ్ నాయక్,ముడావత్ హీర్యా నాయక్, నేనావత్ లక్ష్మణ్ నాయక్,కేతావత్ పాండు నాయక్ మూడవత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొని టీమ్ సభ్యులను అభినందించారు..



మొదటిపేజీ తరువాయి

## కలిసికట్టుగా ఉంటేనే నిలబడతాం

గత లోక్‌సభ ఎన్నికలను ప్రస్తావిస్తూ, బీజేపీని ఓడించడం కష్టమేమీ కాదని, అయితే అంతర్గత కుమ్ములాటతోనే మనకు మనం బలహీనమవుతున్నాయనే విషయాన్ని విపక్షాలు గుర్తించాలని సూచించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు సాధించినప్పటికీ ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో 240 సీట్లకే పరిమితమైంది. 2019లో 52 సీట్లు మాత్రమే సాధించిన కాంగ్రెస్ పార్టీ అనంతరం జరిగిన 2024 ఎన్నికల్లో 99 స్థానాలు గెలుచుకుంది. ఇటీవల లోక్‌సభలో విపక్షాలన్నీ ఏకతాటిపై నిలబడటంతో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విజన బిల్లు వీగిపోయింది. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల జరిగిన సుమారు నెలరోజుల్లోనే 'ఇండియా' కూటమి తాజాగా ఢిల్లీలో సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో అస్సాం, బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించగా, కేరళలో కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. తమిళనాడులో టీవీకే విజయ్ విజేతగా నిలిచారు. పూర్తి మెజారిటీ రాకపోవడంతో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల మద్దతుతో అధికారం చేపట్టారు. కాగా, మూడేళ్ల క్రితం జాతీయ స్థాయిలో ఏర్పడిన 'ఇండియా' కూటమి ఇకనుంచి ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం కావాలని న్యూఢిల్లీ సమావేశంలో నిర్ణయించారు. తదుపరి సమావేశం వచ్చే ఆగస్టులో హైదరాబాద్‌లో జరుపుతామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.

మొదటిపేజీ తరువాయి

## రాష్ట్రంలో పాఠశాలలను కుదించే కుట్ర

ఇప్పుడు పాఠశాలలు మూసివేస్తున్నామని ప్రకటించారని, విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని అన్నారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో కూడిన 'సమీకృత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు చారిత్రక మైలురాయి

మొదటిపేజీ తరువాయి

మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 25 వేల మంది మహిళలు హాజరుకానున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి విస్తరణ, వ్యాపారాభివృద్ధి, నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఈ మహాసభ ప్రతీకగా నిలవనుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన సభలో వివరించనున్నారు. అదే వేదికపై మహిళా సంఘాలకు ప్రస్తుతం అందుతున్న రూ.5 లక్షల రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. భ సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.500 కోట్ల చెక్కులు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఆర్టీసీ అ÷–దదె బస్సుల హైర్ చార్జీల కింద రూ.20.30 కోట్ల చెక్కులు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా కొత్త బస్సుల కొనుగోలు కోసం టీజీఎస్ఆర్టీసీకి రూ.199 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేసి ఆర్టీసీకి అ÷–దదెకిచ్చిన 553 బస్సులను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించనున్నారు. మహిళల ఆర్థిక భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వినూత్న నమూనా దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఇప్పటివరకు కలిగిన రూ.10,700 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనాలను సభలో వివరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళల జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులను ప్రజలకు తెలియజేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహిళలు తమ సంఘాలకు చెందిన సొంత బస్సుల్లో హైదరాబాద్‌కు చేరుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నారు. తెలంగాణ నలుమూలల నుంచి మహిళా శక్తి ఒకే వేదికపై సమీకృతం కానున్న ఈ మహాసభ, మహిళల ఆర్థిక ప్రగతి ప్రయాణంలో మరో చారిత్రక మైలురాయిగా నిలవనుంది. ÷రిళిమవారం సాయంత్రం పరేడ్ గ్రౌండ్‌లో సభ ఏర్పాట్లను మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మహిళల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే భాగస్వాములుగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన, సూక్ష్మ వ్యాపారాల విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపునకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఈ మహాసభలో భాగస్వామ్యం కావాలని, మహిళా ఐక్యత, ఆత్మవిశ్వాసం, ఆర్థిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పే ఈ చారిత్రక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

మొదటిపేజీ తరువాయి

## ఎబోలా వ్యాప్తిపై ఆరోగ్య శాఖ అప్రమత్తం

ఎబోలా ప్రభావిత దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చే దేశ, విదేశీ ప్రయాణికులపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. శంషాబాద్ విమానాశ్రయంలో అమలులో ఉన్న స్క్రీనింగ్, సర్వైలెన్స్ వ్యవస్థలను మరింత బలోపేతం చేశామని తెలిపారు. ప్రభావిత దేశాల నుంచి వచ్చిన ప్రయాణికుల వివరాలను సేకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని 21 రోజుల పాటు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అనుమానిత లక్షణాలు కనిపించిన వారిని వెంటనే గుర్తించి, గాంధీ హాస్పిటల్‌లో ఐసోలేషన్‌లో ఉంచుతున్నామని తెలిపారు. ఇప్పటివరకూ ఇద్దరు అనుమానితులను గాంధీలో ఐసోలేషన్‌లో ఉంచి, వారి సాంపిల్స్‌ను టెస్టుల కోసం పూణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించగా.. అక్కడ చేసిన టెస్టుల్లో వారి ఇద్దరికీ వైరస్ నెగిటివ్ వచ్చిందని మంత్రికి వివరించారు. సీఎంఆర్ సూచన మేరకు వారి సాంపిల్స్‌ను మరోసారి సేకరించి టెస్టుల కోసం పూణెలోని ఎన్ఐవీకి పంపించామని చెప్పారు. రెండోసారి నెగిటివ్ వస్తే, వారిని ఐసోలేషన్‌లో నుండి డిశ్చార్జ్ చేస్తామన్నారు. అనుమానిత సాంపిల్స్ సేకరణ, టెస్టులు చేయడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని మంత్రి సూచించారు. ఆరోగ్యశాఖకు అవసరమైన సహకారం అందించాలని సీసీఎంబీ డైరెక్టర్‌ను మంత్రి కోరారు. ఐసీఎంఆర్ నుంచి ఎబోలా టెస్టింగ్ కిట్లు వచ్చాయని, టెస్టులు చేయడం ప్రారంభించామని సీసీఎంబీ డైరెక్టర్, డాక్టర్ వినయ్ నందికూరి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## బొగ్గు దిగుమతలును తగ్గించేయత్నం

**హైదరాబాద్,జూన్8హైదరాబాద్ మిర్రర్**

క్రమంగా విదేశాల నుంచి బొగ్గు దిగుమతులను తగ్గించే పనిలో ఉన్నామని కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నూతన భారత నిర్మాణంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి వారం బొగ్గు ఉత్పత్తి, సరఫరాపై ప్రధాని మోదీ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గతంలో రూ.1.89లక్షల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందని కాగ్ నివేదిక ఇచ్చింది. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన కోల్ మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక బొగ్గు రంగంలో కీలక సంస్కరణలు తీసుకొచ్చాం అన్నారు. ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. గతంలో బొగ్గును చైనా, ఆస్ట్రేలియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకునేవాళ్లం. అయితే ఇప్పుడు ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం అని వివరించారు. అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం చేస్తున్నాం. ఈనెల 11న ప్రైవేట్ కంపెనీలతో చర్చిస్తాం. 2028 నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం. క్రిటికల్ మినరల్స్ మిషన్ ప్రయోగానికి రూ.1,500 కోట్లు కేటాయించాం. 24 క్రిటికల్ మినరల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్స్ బ్లాక్స్ తీసుకున్నాం అని కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా దేశ అభివృద్ధి కోసం అనేక కీలక సంస్కరణలు అమలు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు. గతంలో బొగ్గు రంగం అవినీతి, అక్రమాలు, అరకొర నిధులతో ఇబ్బందులు ఎదుర్కొనేదని, కానీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ రంగం పూర్తిగా రూపాంతరం చెందిందన్నారు. కోల్ రంగంలో సంస్కరణల ఫలితంగా దేశవ్యాప్తంగా సుమారు ఐదులక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని కిషన్ రెడ్డి వెల్లడించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో బొగ్గు కేటాయింపుల వ్యవహారంలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయని.. అప్పటి కేంద్ర బొగ్గు మంత్రి జైలుకు వెళ్లిన పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ప్రస్తుతం కోల్ రంగం పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేస్తోందని అన్నారు. ప్రపంచంలో బొగ్గు వినియోగంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందని, దేశ విద్యుత్ ఉత్పత్తిలో 72శాతం బొగ్గుపైనే ఆధారపడి ఉందని మంత్రి వివరించారు.

మొదటిపేజీ తరువాయి

## మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, బ్రివన్ థోల్ తదితరులు ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

మొదటిపేజీ తరువాయి

## తొలి దశలో 8 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తొలి దశలో 8 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. వాటిని ప్రపంచ స్థాయి పర్యాటక గమ్య స్థానాలుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి ప్రాంతానికి ప్రత్యేక మాస్టర్ ఎ÷–లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించామన్నారు. 'స్లో టూరిజం'కు ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సూచించినట్లు తెలిపారు. ప్రకృతి, చరిత్ర, సంస్కృతి కలగలిపిన పర్యాటక అనుభూతిపై దృష్టి సారించామని వివరించారు. వికారాబాద్, రామప్ప దేవాలయం, యాదాద్రి, భద్రాచలం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు. భువనగిరిని దేశంలోనే అగ్రశ్రేణి హెరిటేజ్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దే యోచన చేస్తున్నామన్నారు. కేరళలో జటాయు తరహాలో ఐకానిక్ ప్రాజెక్టులపై అధ్యయనం చేస్తున్నట్లు వివరించారు. స్కైవాక్‌లు, వ్యూడెక్స్, అడ్వెంచర్ యాక్టివిటీలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. సోమశిలలో క్రూయిజ్ టూరిజం, వాటర్ స్పోర్ట్స్‌కు భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పర్యాటక రంగం ద్వారా ఉపాధి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక మ్యాప్‌పై నిలపాలన్న లక్ష్యంతో ముందడుగు వేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కార్యాచరణను ప్రారంభించామని మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు.

మొదటిపేజీ తరువాయి

## మెట్రో, మూసీ ప్రక్షాళనకు ఎందుకు అండ్డుకుంటున్నారు

హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బందని నిలదీశారు. గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంలుగా ఉంటారని ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్ మియాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రభుత్వానికి అండగా ఉంటామని మహిళలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్యాన్ని నియంత్రించకపోవడం వల్లే ఢిల్లీని పడావ్ పెట్టారని విమర్శించారు. ముంబైలో ట్రాఫిక్ జామ్, వర్షం వస్తే రోడ్లపైకే నీళ్లు వస్తాయని తెలిపారు. స్లమ్స్‌లో సదుపాయాలు లేక ముంబైలో నివసించే పరిస్థితి లేదని చెప్పారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యతో హైదరాబాద్‌కు కంపెనీలు వచ్చాయని ప్రస్తావించారు. ఎయిర్‌పోర్టుకు ఎన్నిగంటల్లో చేరుకుంటామో కూడా చెప్పలేమని అన్నారు. గతేడాది వారంపాటు నీళ్లలోనే చెన్నై ఉందని వివరించారు. కోల్‌కతా శాంతిభద్రతల గురించి చెప్పాల్సిన అవసరమే లేదని తెలిపారు. ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ఒక్కటే నగరంగా ఉంటే అనేక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పరిపాలనలో సమస్యలు తలెత్తకుండా 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. అమెరికా సిలికాన్ వ్యాలీతో మన సైబరాబాద్ పోటీపడుతోందని ఉద్ఘాటించారు. గ్రేటర్ చుట్టూ నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తెలంగాణలో 8 మంది ఎంపీలను ప్రజలు గెలిపించారని తెలిపారు. మెట్రో, మూసీ ప్రక్షాళనకు అనుమతులు ఎందుకు తేవట్లేదని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి ఎంత లడాయి మనిషి అనేది అందరికీ తెలుసునని విమర్శించారు. కిషన్‌రెడ్డి డ్రామాలు ఆపాలని ఎద్దేవా చేశారు. తెలంగాణతో మహారాష్ట్ర సీఎం చర్చలకు రాకుండా.. అడ్డుకుంటున్నది బీజేపీనేనని ఆగ్రహించారు. సబర్మతి అద్భుతమన్న బీజేపీ నేతలు.. మూసీ ప్రక్షాళన చేయరా అని ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత ఒకాయన ఫామ్‌హౌస్‌కు వెళ్లారని విమర్శించారు. పదేళ్లపాటు కేసీఆర్, 12 ఏళ్లలో మోదీ ఏం చేశారో అసెంబ్లీలో చర్చిద్దామని.. బీఆర్ఎస్, బీజేపీ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎకరం రూ.200 కోట్లు పలుకుతున్న ప్రాంతంలో మౌలిక వసతులు అవసరమని చెప్పుకొచ్చారు. కార్పొరేట్ ఆఫీస్‌ల మాదిరిగానే కార్పొరేషన్ ఆఫీస్ నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఎక్కడ నివసించేవారికి అక్కడే ఇళ్లు కట్టి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.1,674.74కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. మియాపూర్‌లో రూ.161కోట్లతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ.530కోట్లతో మియాపూర్ చౌరస్తాలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.

# తెలంగాణలో 'నాలెడ్జ్' విప్లవం

మొదటిపేజీ తరువాయి

ఈ భవనాలు కేవలం భౌతికంగా కనపడేటువంటి ఒక కట్టడాలు మాత్రమే కాదు.. వేలాదిమంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక దేవాలయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ బలమైన సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించ తలపెట్టిన 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్' స్థలాన్ని, ఆ తర్వాత కాచిగూడలోని 'నింబోలిఅడ్డా హాస్టల్' ప్రాంగణాన్ని సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను ట్యాంక్‌బండ్ దగ్గర సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, మరో 10 అంతస్తులతో నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అవతేకాక నింబోలిఅడ్డా వద్ద మూడు అంతస్తులతో హాస్టల్ భవనాల నిర్మాణం దళిత, నిరుపేద వర్గాల చిరకాల వాంఛ అని చెప్పారు. ఈ భవనాలను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో జ్ఞానం పొందాలనుకునే అందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడతాయని చెప్పారు. ఈ భవనాల నిర్మాణంకు సంబంధించి ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరపున ÷నాన్స్ క్లియరెన్స్ చేసి పంపించడం జరిగిందన్నారు. నాలెడ్జ్ సెంటర్ లో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్ లో విజ్ఞానాన్ని పంచే అత్యుత్తమ వేదికలగా నిలుస్తాయనే అశాభవాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇక్కడ నిర్వహించే కార్యకలాపాలను డిజిటల్ వ్యవస్థతో మారుమూల ప్రాంతాలకు చేర్చేలా బలమైన సాంకేతిక వ్యవస్థను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము చాలా స్పష్టంగా చెప్పాము.. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్ ను నిర్మిస్తున్నట్లు ప్రకటించామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేరయ్యేలా ఇవి ఉండబోతున్నాయి. భవిష్యత్తులో ఆయా శాసనసభ నియోజకవర్గాల్లోనే, అక్కడే వాళ్లకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ లెక్చరర్స్ ఇక్కడి నుంచి పాఠాలు చెబుతుంటే.. ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు ఉన్నచోటనుంచే కదలకుండా కోచింగ్‌ను పొందేలా ఈ సెంటర్లను ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు చెప్పారు. నాలెడ్జ్ సెంటర్ కేవలం ఒక భవనం మాత్రమే కాదని, కోట్లాది మంది విజ్ఞానాన్ని పెంపొందించుకునే ఒక నిరంతర విద్యా వేదికగా ఆయన అభివర్ణించారు. కూలీ నాలీ చేసుకునే తల్లిదండ్రులు, వ్యవసాయం చేసుకునే కుటుంబాలు, మధ్యతరగతి చిన్న వ్యాపారుల పిల్లలు.. పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్ వచ్చి ఇక్కడ వసతి ఖర్చుల భారాన్ని మోయలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ముందుచూపుతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడమే కాకుండా, నిరుద్యోగులు ఆయా ఉద్యోగాలను సాధించేలా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని ఈ నాలెడ్జ్ సెంటర్ ద్వారా అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఈ ప్రధాన సెంటర్ నుంచి బెస్ట్ లెక్చరర్స్ చెప్పే పాఠాలను.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో నిర్మించబోయే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో, డిజిటల్ వ్యవస్థ ద్వారా విద్యార్థులు నేరుగా వీక్షించేలా ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు వివరించారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించే ఈ భవన సముదాయంలో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక కాన్ఫరెన్స్ హాళ్లు ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులతో ఇక్కడ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాత నిర్మాణాన్ని పూర్తిగా తొలగించడం కోసం రూ.5 కోట్ల నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం 2016లోనే దీనికి శంకుస్థాపన చేసినప్పటికీ వివిధ కారణాల వల్ల నిర్మించలేకపోయిందన్నారు. మా ప్రజాప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో ఈ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి సంకల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ.110 కోట్లని, ఈ ఏడాదే పనులు వేగంగా జరగడానికి బ్జడెట్ లోనే రూ.50 కోట్లను కేటాయించినట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమ ఆర్కిటెక్చర్, బెస్ట్ డిజైన్స్‌తో ఈ భవనాన్ని నిర్మించాల్సిందిగా సంక్షేమ శాఖకు ఆయన సూచించారు. ఉమ్మడి రాష్ట్ర కాలం నుంచి ఎంతో మంది పేద విద్యార్థులకు ఆశ్రయమిచ్చి, ఉన్నత ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దిన కాచిగూడలోని 'నింబోలిఅడ్డా హాస్టల్' ను పూర్తిగా ఆధునికీకరణ చేయబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి ప్రకటించారు. బ్జడెట్ సమావేశాల్లోనే ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టామని చెప్పారు.

# సీతక్క కృషితో స్త్రీ శిశు సంక్షేమానికి పెద్ద పీట





**మంగపేట,జూన్08,హైదరాబాద్ మిర్రర్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో మంత్రి ధనసరి సీతక్క కృషితో రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా స్త్రీ శిశు సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి పెద్దపీట వేసినట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రత్యేక పాలన అధికారిణి టి.విజయలక్ష్మితో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు శాశ్వత ప్రాతిపదికన నూతన అంగన్వాడి భవనాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.అకినేపల్లి మల్లారం గ్రామం నుండి మరో నూతన అంగన్వాడి కేంద్రం భవనం మంజూరుకు ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. మహిళా భద్రత శిశు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ములుగు జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా మంత్రి సీతక్క సహకారంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే బాల బాలికలకు ప్రభుత్వం నుంచి అందించే బాలామృతం వంటి పౌష్టికాహారాన్ని సమర్థవంతంగా అందించి పిల్లల చేరిక సంఖ్యను మరింత పెంపొందించాలని స్థానిక అంగన్వాడీ టీచర్లకి తెలిపారు.

**మేరీ పద్మ సేవలు మరువలేనివి**

అంగన్వాడీ విధుల్లో మేరీ పద్మ సేవలు మరువలేనివని సాంబశివరెడ్డి అన్నారు.అకినేపల్లి మల్లారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో అకినేపల్లి మల్లారం అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వర్తించి ఇటీవల పదవి విరమణ పొందిన మేరీ పద్మని నాసిరెడ్డి సాంబశివరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి వికాస్ అగ్రి ఫౌండేషన్ మరియు వివేక ఎఫ్పిఓ సంస్థల నుండి రూ, 10,000 చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. 40సంవత్సరాలుగా తమ గ్రామానికి సేవలు అందించిన మేరీ పద్మని సత్కరించుకోవడం తన విధిగా భావిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్ గా పదవి విరమణ పొందిన మేరీ పద్మకు మంత్రి సీతక్క సహకారంతో ఇందిరమ్మ ఇల్లు,వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తామని సాంబశివరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మరియు అకినేపల్లి మల్లారం ప్రత్యేక పరిపాలనాధికారి విజయలక్ష్మి గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి ఎట్టి. రాంబాబు అంగన్వాడీ టీచర్లు జక్క వజ్రం,అప్పిన బోయిన సరళ, లక్కీ సుమలత స్థానిక కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, కటుకూరి శేషయ్య, నాసిరెడ్డి వెంకటరెడ్డి, చెట్టుపల్లి రాజు, పెసా కమిటీ గ్రామ కోఆర్డినేటర్ డబ్బుల ముత్యాలరావు, జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ మస్తాన్, కారోబార్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య విఓ కటుకూరి శ్రీదేవి ఆశా వర్కర్ పరిషక కృష్ణవేణి స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూన్ 10న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా విజయవంతం చేయాలి:కలవెన శంకర్







**మంచిర్యాల, జూన్ 8: హైదరాబాద్ మిర్రర్**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవెన శంకర్ పిలుపునిచ్చారు.సోమవారం మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల మరియు మున్సిపాలిటీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కలవెన శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్, వాణిజ్య గ్యాస్, గృహావసరాలకు వినియోగించే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ధరలను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని విమర్శించారు.ఇంధన ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.పెరిగిన ధరలను వెంటనే నియంత్రించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు, మక్కజొన్నలను వెంటనే కొనుగోలు చేసి రైతులకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు పార్టీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పాద యాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పార్టీ, ప్రజాసంఘాలను మరింత బలోపేతం చేసేందుకు పట్టణ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. అలాగే ఈ నెల 28, 29, 30 తేదీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను మంచిర్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని కలవెన శంకర్ సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాస్, జోగుల మల్లయ్య,రేగుంట చంద్రశేఖర్,మిట్టపల్లి శ్రీనివాస్, లింగం రవి,రేగుంట చంద్రకళ, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న,బొంతల లక్ష్మీనారాయణ,కొండు బానేష్, నేన్నేల సమ్మయ్య,ఆడెపు రాజమౌళి,కామెర దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు పరిశ్రమ పరిరక్షణకు కార్మికులు ఐక్యంగా పోరాడాలి

## ఏఐసీడబ్ల్యూఎఫ్ కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయండి:ఎస్.వెంకటస్వామి

**మందమర్రి జూన్ 8: హైదరాబాద్ మిర్రర్**



ఈ నెల 13,14 తేదీలలో గోదావరిఖనిలో నిర్వహించనున్న అఖిల భారత బొగ్గు కార్మికుల సమాఖ్య (ఏఐసీడబ్ల్యూఎఫ్) కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం కాసిపేట-1 గనిపై ఆయన ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశాలకు సంబంధించిన కుడ్య ప్రకటన పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల కారణంగా బొగ్గు పరిశ్రమ క్రమంగా ప్రైవేటీకరణ వైపు నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలైన భారత బొగ్గు సంస్థ (కోల్ ఇండియా),సింగరేణి సంస్థలను నిర్వీర్యం చేసే చర్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు.కార్మిక హక్కులను పరిరక్షించాల్సిన సమయంలో కార్మిక చట్టాల సంహితలను (లేబర్ కోడ్లు) అడ్డుపెట్టుకుని వేతన మండలి (వేజ్ బోర్డు) అమలును ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.బొగ్గు పరిశ్రమను పరిరక్షించుకోవడంతో పాటు కార్మికుల హక్కుల సాధన కోసం చేపట్టాల్సిన భవిష్యత్ పోరాటాలపై గోదావరిఖనిలో జరిగే ఏఐసీడబ్ల్యూఎఫ్ కార్యవర్గ సమావేశాల్లో సమగ్ర చర్చ జరగనున్నట్లు తెలిపారు.ఈ సమావేశాలకు భారత బొగ్గు సంస్థకు చెందిన అన్ని అనుబంధ సంస్థల ముఖ్య నాయకులు, ప్రతినిధులు హాజరు కానున్నారని అన్నారు.అలాగే ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గని కార్య దర్శి నాగవెల్లి శ్రీధర్,దెబ్బటి శ్రీనివాస్, లింగాల సత్యనారాయణ,జుట్టు అజయ్, గజ్జల సత్యనారాయణ, లవన్ కుమార్ , శ్రావణ్ కుమార్, ఎన్. రాజశేఖర్, కె.రాజశేఖర్, ఘంటా శ్రీనివాస్, జి.వెంకటేష్ తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రపంచ దిగ్గజాలకు విశ్వాసం కలిగేలా "ఫ్యూచర్ సిటీ'

## కాలుష్యం లేని మహానగరంగా కొత్తపట్టణం నిర్మిస్తాం

## జిహెచ్ఎంసి డివిజన్ నాయకులతో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**

ఫ్యూచర్ సిటీని అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని కారు కూతలు కూసే బీఆర్ఎస్ నేతల మాటలను పట్టించుకోవద్దని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని మీర్ పేట, నందిహిల్స్, జిల్లెలగూడ, బడంగ్ పేట, నాదర్ గుల్, బాలాపూర్ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మల్లాపూర్ లోని వైఎఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం కేఎల్ఆర్ ఏర్పాటు చేశారు. ఈనెల 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ, స్కిల్ యూనివర్శిటీ భవనాలను ప్రారంభించనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ శ్రేణులను కేఎల్ఆర్ కోరారు. ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలకు నమ్మకం కలిగేలా ఫ్యూచర్ సిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాలుష్యం లేని మహానగరంగా మార్చేందుకు గ్రీన్ ఫార్మా, పర్యావరణహితమైన సంస్థలకే అనుమతులు ఇస్తున్నట్లు, మహేశ్వరం నియోజకవర్గానికి మైలురాయి కానున్న ఫ్యూచర్ సిటీలో జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏలిమేటి అమరేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంస్థాన్ గ్రామాభివృద్ధికి 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన బ్యాచ్ 2000-2001 బ్యాచ్ మిత్రులు

## తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి 30 వేల రూపాయలు అందజేత

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 08(హైదరాబాద్ మిర్రర్):**

తమ ఊరి అభివృద్ధికి తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం ఎల్లప్పుడు చేస్తామని సంస్థాన్ నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 బ్యాచ్ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తమ బ్యాచ్ మిత్రులంతా కలిసి 30 వేల రూపాయలు నగదు ని పాఠశాల ప్రిన్సిపాల్ కు అందించారు. నారాయణపురం అభివృద్ధి కోసం నూతనంగా ఏర్పాటుచేసిన డెవలప్మెంట్ కమిటీకి30 వేల రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల తాము పాఠశాల ఆవరణలో సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించుకున్నామని ఆ సందర్భంలో ప్రిన్సిపల్ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరినట్లు తెలిపారని అన్నారు.ప్రిన్సిపల్ సూచన మేరకు పాఠశాల అభివృద్ధికి నగదు 30 వేల రూపాయలు నగదు అందజేశామని తెలిపారు. అలాగే తమ బ్యాచ్లో అనారోగ్యంతో ఉన్న వారి కుటుంబాలకు కూడా తమ వంతు సాయం అందజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో2000- 2001 బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.






# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కొలను శంకర్ రెడ్డి

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని విస్మరించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అగౌరవపరిచేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించి వెంటనే సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తే వాటికి సమాధానం ఇవ్వకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో కేంద్ర మంత్రిగా కృషి చేస్తున్న కిషన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని వెంటనే కేంద్ర మంత్రిపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కొలను శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన

## - 28 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరిక

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 08(హైదరాబాద్ మిర్రర్):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో నిర్మాణంలో ఉన్న నూతన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలను పెంపొందించేందుకు సోమవారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘాల నాయకులు గ్రామ పెద్దలు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు, విద్యార్థులకు లభించే ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించగా, ఒక్కరోజే 28 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందడం ఆనందకర విషయమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుడు, బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందాలనే లక్ష్యంతో మన గ్రామంలో గతంలో ఉన్న ఒకే గది ఒకే ఉపాధ్యాయుడు ఉండడం వలన స్తోమత లేని వారు కూడా అప్పులు చేసి మరి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్న తరుణంలో మేము అలందిచారు గ్రామంలో ఎప్పటికైనా ఐదు తరగతి గదులతో కూడిన పాఠశాలను నిర్మాణం చేపట్టాలని దృఢ సంకల్పంతో ఈ ఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్న దృష్టికి తీసుకువెళ్లగానే ఆయన సానుకూలంగా స్పందించి సహృదయంతో మన గ్రామంలో పాఠశాలను నిర్మిస్తున్నందుకు గ్రామ ప్రజలందరికీ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము, ప్రభుత్వ పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత స్వామి యాదవ్ పాలకవర్గ సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్, సుర్వి లింగస్వామి గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్, పాఠశాల చైర్మన్ సుర్వి అలివేలు, మహిళా సంఘాల నాయకురాలు సుర్వి పారిజాత, అంతటి సురేష్ గౌడ్, గ్రామ పెద్దలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



# సమస్యల పరిష్కారానికి బోయపల్లి నిరంతర కృషి

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**

మహేశ్వరం నియోజకవర్గం నాదర్గుల్ డివిజన్ 57, అల్మాస్గూడ శేషాద్రి నగర్ కాలనీలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. కాలనీలో 87 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, శేషాద్రి నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాస సోమయ్య స్థానిక నాయకులతో కలిసి పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ?నాదర్గుల్ డివిజన్-57 పరిధిలో బోయపల్లి రాఘవేందర్ రెడ్డి నిరంతరం స్థానిక సమస్యల పరిష్కారం కోసం, శేషాద్రి నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకై ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదింపులు జరుపుతూ, నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఫలితంగానే సీసీ రోడ్డు పనులు రూపుదాల్చాయని కాలనీ వాసులు మరియు స్థానిక నాయకులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నవారు మల్లారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ కాస సోమయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, శంకర్, రాకేష్, శంకర్, లక్ష్మీకాంత్ రెడ్డి, జగత్ రెడ్డి, మహేష్, వెంకటేష్ గుప్తా, చంద్రశేఖర్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వ్యవసాయ పొలాల్లో మొసలి పిల్లలు.. భయాందోళనలో రైతులు

**సంగారెడ్డి, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 08:**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని మిలిగిరిపేట గ్రామ పరిధిలో వ్యవసాయ పొలాల వద్ద మొసలి పిల్లలు కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. పొలాల వద్ద ఉన్న రైతులు, పశువుల కాపరులు మొసలి పిల్లలను గమనించి భయాందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్‌కు తెలియజేయగా, ఆయన అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు పంట పొలాల్లో సుమారు 20 మొసలి పిల్లలను గుర్తించి సురక్షితంగా పట్టుకున్నారు. అదేవిధంగా మొసలి పిల్లలతో పాటు సుమారు 60 మొసలి గుడ్లను కూడా అధికారులు గుర్తించారు. అనంతరం మొసలి పిల్లలు, గుడ్లను సంగారెడ్డి జిల్లా కల్పగూర్‌లోని మంజీరా అభయారణ్యానికి తరలించారు. అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి మొసలి పిల్లలను సురక్షిత ప్రాంతానికి తరలించడంతో స్థానిక రైతులు, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

# పన్నులు వసూలు చేయడంలో వేగం... సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం..!

## - 40 వేల ఇళ్లకు ఒక్క డ్రైనేజీ మిషన్ కూడా లేకపోవడం సిగ్గుచేటు- ప్రజల ప్రాణాల కంటే అధికారుల నిర్లక్ష్యమే ముఖ్యమా..?

## -మాజీ వార్డ్ మెంబర్ ఓం నగర్ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు మన్నె నవీన్ ముదిరాజ్

**గండిపేట్ : హైదరాబాద్ మిర్రర్**





రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ జీహెచ్ఎంసీ పరిధిలోని డివిజన్ 121, 122, 123ల్లో సుమారు 40 వేలకుపైగా ఇళ్లు ఉండగా, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణకు సరిపడా యంత్రాలు లేకపోవడం అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. అని మాజీ వార్డ్ మెంబర్ ఓం నగర్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె నవీన్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉన్న ఒక్క డ్రైనేజీ క్లీనింగ్ మిషన్ కూడా రెండు నెలలుగా పనిచేయక పోయినా, దానిని మరమ్మతు చేయించడంలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల పన్నులు వసూలు చేసే జీహెచ్ఎంసీకి, మూడు డివిజన్ల ప్రజల అవసరాలకు సరిపడా డ్రైనేజీ మిషన్లు ఏర్పాటు చేసే సామర్థ్యం లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజలు ఫిర్యాదులు చేస్తే ప్రైవేట్ వాహనాలు ఏర్పాటు చేశాం అనే సమాధానం చెప్పడం తప్ప, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని ఆరోపిస్తు న్నారు. వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైంది. డ్రైనేజీలు పొంగిపొర్లితే, మురుగు నీరు రోడ్లపైకి వస్తే, అంటువ్యాధులు వ్యాపిస్తే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? ప్రమాదాలు జరిగిన తర్వాత హడావుడిగా సమావేశాలు పెట్టడం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పన్నులు కట్టమని ప్రజల వెంటపడే అధికారులు, సమస్యలు పరిష్కరించమంటే ఎందుకు కనిపించరు? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధి కారులు స్పందించి, డ్రైనేజీ మిషన్లను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, లేకపోతే ప్రజా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు

# దళిత మహిళా చైర్‌పర్సన్‌ను అవమానించిన మున్సిపల్ అధికారులు బీఆర్ఎస్ నేతల ఆగ్రహం





**రామకృష్ణాపూర్,జూన్ 8:హైదరాబాద్ మిర్రర్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి చిత్రాన్ని వార్డు సభలకు సంబంధించిన ఫ్లెక్సీలలో ఉద్దేశపూర్వకంగా తొలగించడం ద్వారా దళిత మహిళను అవమానించారని బీఆర్ఎస్ నాయకులు,కౌన్సిలర్లు ఆరోపించారు. ఈసందర్భంగా చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ.. ఈ ఘటనపై క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్,సంబంధిత అధికారుల వైఖరిని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజల ఓట్లతో గెలుపొందిన కౌన్సిలర్లు ఎన్నుకున్న చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి,వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత ఇద్దరూ మహిళలు కావడంతో వారిని అడుగడుగునా అవమానించే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వార్డు సభల ఫ్లెక్సీలలో చైర్మన్,వైస్ చైర్మన్ ల చిత్రాన్ని ముద్రించకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ వ్యవహారం మంత్రి వివేక్ వెంకటస్వామి,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కనుసన్నల్లోనే జరుగుతోందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. గతంలో కూడా మున్సిపల్ కమిషనర్ పాలకవర్గంపై, చైర్‌పర్సన్‌పై ప్రెస్ నోట్ విడుదల చేశారని,దీనిపై ప్రశ్నించగా పైస్థాయి అధికారుల ఒత్తిడి ఉందని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ, బీఆర్ఎస్,సీపీఐ పార్టీలు గెలిచిన వార్డుల్లో పనులకు ఆటంకాలు కల్పిస్తున్నారని ఆరోపించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని చైర్‌పర్సన్ పలుమార్లు సూచించినప్పటికీ, కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాలకవర్గం కృషి చేస్తున్నప్పటికీ,అధికారులు సహకరించకుండా పాలకవర్గాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు భూమన్న గౌడ్,పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,రామిడి కుమార్,జాడి శ్రీనివాస్,రామిడి ఉమా,అనిల్ రావు,మంద వేణు, ఓదెలు,మేకల రమేష్,సధి, చంద్రమౌళి,లక్ష్మీకాంత్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ

## - ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**గండిపేట్ : (హైదరాబాద్ మిర్రర్)**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ముగింపు గ్రామ సభ సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామ సభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే నేరుగా అడిగి తెలుసుకుని పలు వినతిపత్రాలను స్వీకరించారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్, డ్రైనేజీ తదితర సమస్యలపై స్థానికులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పాలమాకుల గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# పారాక్వాట్: పచ్చని పొలాల్లో మృత్యుపాశం..

# విరుగుడు లేని విషానికి 'నిషేధం 'ఎప్పుడు ?

## -గడ్డి మందు కాదు.. ప్రాణాలను హరించే కాలకూట విషం!

**గార్లదిన్నె జూన్ 08(హైదరాబాద్ మిర్రర్)::**

రైతన్న కష్టంతో పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు, నేడు ఒక భయంకరమైన విషపు నీడలో చిక్కుకున్నాయి. కలుపు మొక్కలను చంపడానికి వాడే పారాక్వాట్ అనే రసాయనం, కేవలం గడ్డిని మాత్రమే కాదు.. రైతన్నల ప్రాణాలను కూడా నిశ్శబ్దంగా బలి తీసుకుంటోంది. పొలాల్లో కొట్టే ఈ మందు, నేడు పల్లెటూరి ప్రాణాలకు ఒక ఉరితాడులా మారుతోంది. ఈ విషానికి విరుగుడు లేకపోవడం వల్ల, క్షణికావేశంలో దీనిని తాగిన వారు ప్రాణాలు కాపాడుకోలేక నరకయాతన అనుభవిస్తున్నారు. 70 దేశాలు ఇప్పటికే దీనిని తరిమికొట్టినా, మన దగ్గర ఇంకా విచ్చలవిడిగా అమ్ముతుండటం విచారకరం.

**క్షణికావేశం.. ఆపై మృత్యువుతో పోరాటం**

గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపాటి మనస్పర్థలు, అప్పుల బాధ లేదా కుటుంబ కలహాలు.. కారణం ఏదైనా కావచ్చు, క్షణికావేశంలో రైతు చేతికి చిక్కేది పొలంలో ఉండే ఈ గడ్డి మందే.

**నిస్సహాయత** : "నన్ను కాపాడండి.. నా పిల్లలు ఏమైపోతారు?" అని బాధితులు ఆసుపత్రిలో వేడుకుంటున్నా, వైద్యులు సైతం ఏమీ చేయలేని పరిస్థితి.

**విరుగుడు లేదు** : ప్రపంచవ్యాప్తంగా ఈ విషానికి ఇప్పటికీ సరైన విరుగుడు కనుగొనబడలేదు. ఇది శరీరంలోకి వెళ్ళిందంటే మరణ శాసనం రాసుకున్నట్టే.

**ఊపిరిని బంధించే కర్కశత్వం**

పారాక్వాట్ శరీరంలోకి ప్రవేశించాక అత్యంత క్రూరంగా ప్రవర్తిస్తుంది:

**పల్మనరీ ఫైబ్రోసిస్** : ఊపిరితిత్తుల కణజాలాన్ని రాయిలా గట్టిపడేలా చేస్తుంది. బాధితుడు స్పృహలో ఉన్నా, గాలి పీల్చుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతూ ప్రాణాలు వదులుతాడు.

**అవయవాల వైఫల్యం:** ఊపిరితిత్తులతో పాటు కిడ్నీలు, కాలేయం క్రమంగా కుప్పకూలుతాయి.

**నరకయాతన:** ఈ విష ప్రభావం వల్ల మనిషి వెంటనే చనిపోడు; రోజులు లేదా వారాల పాటు నరకాన్ని అనుభవిస్తూ మృత్యువు వైపు సాగుతాడు.

**ప్రపంచం వద్దన్నా.. మనకెందుకు ఈ మొండితనం?**

ఈ రసాయనం యొక్క తీవ్రతను గుర్తించి బ్రిటన్, స్విట్జర్లాండ్, చైనా, యూరోపియన్ యూనియన్ సహా సుమారు 70కి పైగా దేశాలు దీనిని పూర్తిగా నిషేధించాయి.మన దేశంలో కొన్ని పంటలకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, పత్తి, మిర్చి, మక్కజొన్న వంటి పంటల్లో విచ్చలవిడిగా వాడుతున్నారు.లైసెన్సు నిబంధనలు ఉన్నా, క్షేత్రస్థాయిలో నియంత్రణ లేకపోవడంతో ఇది కిరాణా కొట్టులో వస్తువులా సులభంగా లభిస్తోంది.

**నేలతల్లికి కూడా తీరని నష్టం**

ఇది కేవలం మనుషులకే కాదు, పర్యావరణానికి కూడా గొడ్డలి పెట్టు:

**జీవవైవిధ్యం:** భూమిలో మేలు చేసే వానపాములు,
సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది.

**కలుషితం:** వర్షపు నీటితో కలిసి బావులు, చెరువుల్లోకి చేరి నీటి వనరులను విషతుల్యం చేస్తోంది.

ఆహార భద్రత: పంటల ద్వారా ఈ రసాయన అవశేషాలు మనం తినే ఆహారంలోకి చేరి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి.

**పరిష్కారం దిశగా అడుగులు**

కలుపు నియంత్రణకు పారాక్వాట్ ఒక్కటే మార్గం కాదు. సురక్షితమైన ప్రత్యామ్నాయాలు ఉన్నాయి:కలుపు తీసే చిన్నపాటి యాంత్రిక పరికరాలు . మల్చింగ్ పద్ధతులు మరియు అంతర పంటల సాగు.సహజ సిద్ధమైన కలుపు నివారణ పద్ధతులు.

**నియంత్రణ కాదు.. నిషేధమే శరణ్యం!**

తెలంగాణ ప్రభుత్వం పారాక్వాట్ విక్రయాలపై ఇటీవల కొన్ని ఆంక్షలు విధించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అవి కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. కేవలం 'నియంత్రణ' తో సరిపెట్టుకుంటే చాలదు, 70 దేశాలు ఇప్పటికే తరిమికొట్టిన ఈ కాలకూట విషంపై 'సంపూర్ణ నిషేధం' విధించడమే సబబు.

**కఠిన చర్యలు:** వ్యవసాయ అధికారుల రాతపూర్వక అనుమతి (లేనిదే ఏ ఒక్క లీటరు మందు కూడా విక్రయించకుండా విక్రయ కేంద్రాలపై ఉక్కుపాదం మోపాలి.

ప్రత్యామ్నాయ సాగు: గడ్డి మందుపై ఆధారపడకుండా, కలుపు నివారణకు వాడే యాంత్రిక పరికరాలపై రైతులకు భారీగా




సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలి.

**అవగాహన కల్పించాలి:** ఈ రసాయనం వల్ల కలిగే ప్రాణాపాయంపై గ్రామ స్థాయిలో రైతులకు, వారి కుటుం బాలకు విస్తృత అవగాహన కల్పించాలి. పారాక్వాట్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారానే మన అన్నదాతను, నేలతల్లిని కాపాడుకోగలం. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని,

**నియంత్రణల నుంచి నిషేధం దిశగా అడుగులు వేయాలి!**



**...-డా. ఆర్ఎస్ఎస్ స్వతంత్ర శాస్త్రవేత్త**
**రామిశెట్టి శివశంకర్,**
**చైర్మన్, డా. ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్.**

# శిల్పా అవెన్యూ కాలనీ ప్లాట్ నెం. 83, రోడ్ నెం. 3లో మార్టేజ్ నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరపాలి

## -మొదటి అంతస్తు వినియోగంపై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించాలి
## -హరివిల్లు అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ ప్రజలు

**కూకట్ పల్లి, జూన్ 08 (హైదరాబాద్ మిర్రర్) :**

కూకట్ పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్ పరిధిలోని కల్వరి టెంపుల్ సమీపంలో గల శిల్పా అవెన్యూ కాలనీలో, ప్లాట్ నెం. 83, రోడ్ నెం. 3 వద్ద నిర్మితమవుతున్న అపార్ట్‌మెంట్‌కు సంబంధించి గత కొంతకాలంగా పలు వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని హరివిల్లు అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. అసోసియేషన్ సభ్యుల వాదన ప్రకారం, 2021 సంవత్సరంలో భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేయబడిన ఈ ప్రాజెక్టులో నిర్మాణం పూర్తికాకముందే, మార్టేజ్‌కు సంబంధించిన అన్ని నిబం ధనలు పూర్తిగా అమలు కాకముందే మొదటి అంతస్తు నివాస వినియోగంలోకి వచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. అసోసి యేషన్ సభ్యుల ఆరోపణల ప్రకారం సోము అనిల్ కుమార్ రెడ్డి తనను ఆంధ్రప్రదేశ్‌లోని ఉదయగిరి నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కుడిగా, వై.ఎస్ షర్మిల కి, ఏఐసీసీ సభ్యులు రుద్రరాజు కి అత్యంత ఆప్తుడుగా ఉదయగిరి నుంచి కాంటెస్ట్ చేసిన ఎమ్మెల్యేగా ప్రచారం చేసుకుంటూ, రాజకీయ అనుబంధాలను ప్రస్తావిస్తూ మొదటి అంతస్తును వినియోగిస్తున్నట్లు చెబుతు న్నారు. ఈ వ్యవహారంలో జీహెచ్ ఎంసీ నిబంధనలు, మార్టేజ్ షరతులు, సంబంధిత అనుమతులు సక్రమంగా పాటించబడ్డాయా లేదా అనే అంశాన్ని అధికారులు పరిశీలించాలని వారు కోరారు. అలాగే, భవన నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్న ఇతరులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, నిర్మాణ పనులు పూర్తయ్యే ప్రక్రియ ఆలస్యమవుతోందని, నిర్మాణానికి అవసరమైన ఆర్థిక, పరిపాలనా అంశాల్లో నిర్మాణానికి సహకరించకపోవడం కాకుండా అసోసియేషన్ సభ్యులకి ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఎగ్గొట్టే ఆలోచనతో తన భార్యను ముందుకు తీసుకొస్తూ సమస్యలు పరిష్కారం కాకుండా వివాదాలు లేపుతున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని వారు డిమాండ్ చేశారు. మార్టేజ్ విధానం యొక్క ప్రధాన ఉద్దేశ్యం భవన నిర్మాణం పూర్తయ్యే వరకు జీహెచ్ఎంసీకి భద్రత కల్పించడం అని, నిర్మాణం పూర్తయి సంబంధిత శాఖల తనిఖీలు ముగిసి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు పూర్తిగా చెల్లించిన తర్వాత మాత్రమే మార్టేజ్ విడుదల చేయాల్సి ఉంటుందని అసోసి యేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో మార్టేజ్ నిబంధనలకు విరుద్ధంగా మొదటి అంతస్తు వినియోగం జరిగి ఉంటే, జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే విచారణ జరిపి అవసరమైతే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే, మార్టేజ్ నిబంధనల అమలు వరకు మొదటి అంతస్తు వినియోగంపై తగిన పరిపాలనా చర్యలను కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ సభ్యుల అభిప్రాయం ప్రకారం, ఈ వ్యవహారంలో జీహెచ్ఎంసీ ఆదాయానికి, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అంశాలు ఉన్న కారణంగా అవసరమైతే మార్టేజ్ ఆస్తిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అన్న నమ్మకం ప్రజల్లో పెంపొందే విధంగా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా, రాజకీయ పార్టీ పేర్లు లేదా రాజకీయ ప్రభావాన్ని ఉపయోగించి ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు ఉంటే వాటిపై కూడా సంబంధిత పార్టీ నాయకత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలతో త్వరలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల ని కలిసి వినతిపత్రం సమర్పించ నున్నట్లు



హరివిల్లు అపార్ట్ మెంట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. కాలనీలో తరచూ వివాదాలు, విభేదాలు నెలకొనడం వల్ల స్థానిక నివాసితులు ఆందోళనకు గురవుతున్నారని, ఇటువంటి పరిణామాలు రాజకీయ పార్టీల ప్రతిష్ఠతో పాటు ప్రజల్లో చట్ట వ్యవస్థపై విశ్వాసాన్ని కూడా దెబ్బతీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత అధికారులు, పార్టీ నాయకత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని హరివిల్లు అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

# నేతాజీ నగర్‌లో రూ.56 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం

**గండిపేట్ : (హైదరాబాద్ మిర్రర్ )**

స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించే దిశగా నేతాజీ నగర్‌లో రూ.56 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ చొరవతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ్‌తో పాటు టి. ప్రేమ్ గౌడ్, మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, సరికొండ వెంకటేష్, కృష్ణా గౌడ్, గోపి, నారాయణ, రాము స్వామి గౌడ్, గణేష్ గౌడ్, అనంతం గోపాల్, శ్యామ్ భాస్కర్, మురళి తదితరులు పాల్గొన్నారు.




# బాచుపల్లి ఫ్లైఓవర్ ప్రారంభం

## - రూ.255 కోట్లకు పైగా విలువైన మౌలిక వసతుల ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన

**హైదరాబాద్ : ( హైదరాబాద్ మిర్రర్ )**

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, రహదారి భద్రత పెంపు, పశ్చిమ కారిడార్ అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ ఆధ్వర్యంలో చేపట్టిన కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు సోమవారం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాచుపల్లి ఫ్లైఓవర్‌ను ప్రజలకు అంకితం చేయడంతో పాటు, మూసీ నదిపై ప్రధాన వంతెనల నిర్మాణం మరియు గచ్చిబౌలి పరిసరాల్లో రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. 1.30 కిలోమీటర్ల పొడవుతో రూ. 65.53 కోట్ల వ్యయంతో నిర్మించిన బాచుపల్లి ఫ్లైఓవర్ మియాపూర్--గండిమైసమ్మ మార్గంలో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించనుంది. నాలుగు లేన్లతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్‌కు అనుబంధంగా స్లిప్ రోడ్లు కూడా ఏర్పాటు చేశారు. అదే విధంగా ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం. 18ఎ సమీపంలో మూసీ నదిపై ప్రధాన వంతెనలు, కొత్త సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సుమారు రూ. 229 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు ప్రతిపాదించారు. ఈ పనులు పూర్తయితే నర్సింగి, కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు అన్ని కాలాల్లో నిరంతర రవాణా సౌకర్యం కలగనుంది. గచ్చిబౌలి ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని నానక్‌రామ్‌గూడ నుంచి గచ్చిబౌలి వరకు ఓఆర్ఆర్ ఎడమ ప్రధాన రహదారి విస్తరణ పనులను రూ. 26.50 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్నారు. అదనపు లేన్లు, అండర్‌పాస్‌ల విస్తరణ, జంక్షన్‌ల అభివృద్ధి ద్వారా వాహనాల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఈ ప్రాజెక్టుల అమలుతో హైదరాబాద్ పశ్చిమ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని అధికారులు పేర్కొన్నారు.



# కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా బత్తిని సహదేవ్ గౌడ్

**వలిగొండ జూన్ 8 (హైదరాబాద్ మిర్రర్)**



వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పట్టణ కేంద్రానికి చెందిన బత్తిని సహదేవ్ గౌడ్ ను నియమిస్తూ స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కి గత 20 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో వివిధ రకాల పదవులలో పార్టీ బలోపేతానికి కృషిచేసిన బత్తిని సహదేవ్ గౌడ్ ను నియమించడం పట్ల నికాసైన కాంగ్రెస్ కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవం పట్ల ఆయన సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా నియమితులైన సహదేవ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పార్టీ సంస్థ గత బలోపేతానికి కృషి చేస్తానని గ్రామ మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు.

## ఆర్టీఈ చట్టం అమలు తప్పనిసరి

- విద్యార్థులకు ప్రవేశాలు నిరాకరిస్తే చర్యలు: గండిపేట్ ఎంఈఓ వెంకటేశం

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**



విద్య హక్కు చట్టం (ఆర్టీఈ-2009) ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలికకు ఉచిత, నిర్బంధ విద్యను అందించడం ప్రతి పాఠశాల బాధ్యత అని గండిపేట్ మండల విద్యాధికారి కె. వెంకటేశం స్పష్టం చేశారు. 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాల సందర్భంగా గండిపేట్ మండల పరిధిలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ మరియు గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు ఆర్టీఈ చట్ట నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులకు ఏ పాఠశాల కూడా ప్రవేశాలను నిరాకరించరాదని, ప్రవేశాల సమయంలో విద్యార్థులు లేదా తల్లిదండ్రులకు ఇంటర్వ్యూలు, ప్రవేశ పరీక్షలు నిర్వహించరాదని పేర్కొన్నారు. కేపిటేషన్ ఫీజులు, విరాళాల పేరుతో ఎలాంటి రుసుములు వసూలు చేయడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. వయస్సు ధృవీకరణ పత్రాలు లేవనే కారణంతో కూడా ప్రవేశాలను నిరాకరించకూడదని, విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత కూడా ప్రవేశం కోరే విద్యార్థులకు చట్టబద్ధంగా అవకాశం కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా బడిబయట ఉన్న పిల్లలు, వలస కుటుంబాల పిల్లలు, వెనుకబడిన మరియు బలహీన వర్గాల పిల్లల నమోదు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గుర్తింపు పొందిన పాఠశాలల్లో మాత్రమే చేర్పించాలని, గుర్తింపు లేని పాఠశాలల్లో చేర్పించడం వల్ల వారి విద్యా భవిష్యత్తు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రవేశాల నిరాకరణ, కేపిటేషన్ ఫీజుల వసూళ్లు లేదా ఆర్టీఈ చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు అందిన పక్షంలో సంబంధిత పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి హెచ్చరించారు. ప్రతి చిన్నారి పాఠశాలలో ఉండాలి -- ప్రతి చిన్నారికి విద్య హక్కు అందాలి అనే లక్ష్య సాధనకు తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.

## రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో నూతన మీడియా అధికారి జి. మంజుల బాధ్యతల స్వీకరణ

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**



రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో నూతనంగా నియమితులైన జిల్లా మాస్ ఎడ్యుకేషన్ డ మీడియా అధికారి జి. మంజుల సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా నుండి బదిలీపై రంగారెడ్డి జిల్లాకు వచ్చిన ఆమె, ఇప్పటివరకు ఈ బాధ్యతలను నిర్వహించిన కె. శ్రీనివాసులు నుంచి బాధ్యతలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది నూతన అధికారిని ఆత్మీయంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజారోగ్య కార్యక్రమాల ప్రచారం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణ, జాతీయ ఆరోగ్య పథకాల సమాచార వ్యాప్తి, మీడియాతో సమన్వయం, ప్రజలకు ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని చేరవేయడంలో జిల్లా మాస్ ఎడ్యుకేషన్ డ మీడియా అధికారి కీలక పాత్ర పోషిస్తారని అధికారులు పేర్కొన్నారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జి. మంజుల మాట్లాడుతూ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి డాక్టర్ స్వర్ణకుమారి మార్గదర్శకత్వంలో ప్రజారోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తల్లి-శిశు ఆరోగ్యం, టీకా కార్యక్రమాలు, అంటువ్యాధుల నియంత్రణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరియు ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ కార్యక్రమాల నిర్వాహకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని నూతన అధికారికి అభినందనలు తెలియజేశారు.

## అంబేద్కర్ ను అవమాన పరిచేలా ప్లెక్సీలు అధికారులు పట్టించుకొని చర్యలు తీసుకోవాలి

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్

**మునుగోడు జూన్ 8 :**



మునుగోడు మండల కేంద్రములో చౌరస్తాలో ఉన్నటువంటి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు అంబేద్కర్ ను అవమాన పరిచేలా ప్లెక్సీలు ఏర్పాటు చేసిన ప్రమీల ఆస్పత్రి పై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు.. అంబేద్కర్ ను అవమాన పరిచేలా ప్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని పలు మార్లు తెలిపిన ప్లెక్సీలు పెట్టడం బాధాకరం అన్నారు.. ప్లెక్సీలు పెట్టకుండా అధికారులు, పోలీసులు, గ్రామ పంచాయతీ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

### సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

**మునుగోడు జూన్ 8 :**



ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులచే గ్రామ స్థులతో బారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా. సర్పంచ్ పాల్గొనీ మాట్లాడారు. .ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగయిన సౌకర్యాలు కల్పిస్తుందనీ, ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలనీ కోరారు.. జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా అభివృద్ధి చెందలేదంటే మొదటి ముద్దాయి కేసీఆరే

-జహీరాబాద్ ఎంపీ ఎవరో కూడా కవితకు తెలియదు

-పదేళ్లు బుల్లెట్ ట్రైన్ వస్తుందని ప్రచారం చేసుకుని ఇప్పుడు నెపం బీజేపీపై నెడుతున్నారు

-సింగూర్ కట్టపై కుర్చీ వేసుకుని కూర్చుంటానన్న కేసీఆర్ ఒక్కరోజైనా అక్కడికి వెళ్లారా..?

-వార్తల్లో ఉండేందుకే జగ్గారెడ్డి, హరీష్ రావు, రఘునందన్ రావులను టార్గెట్ చేస్తున్నారు

-తెల్లాపూర్‌ను తెలంగాణపురంగా మారుస్తానన్న హామీ ఏమైంది..?

దుబ్బాకలో ఆరడుగుల బుల్లెట్‌ను ఓడించింది రఘునందన్ రావే

-నీకు, నీ బావకు ఏమైనా ఉంటే మీరు మాట్లాడుకోండి.. మధ్యలో నన్నెందుకు లాగుతున్నావు..?

-కవిత నువ్వు ఎమ్మెల్యేవా.. ఎంపీవా.. నిన్ను మేమెందుకు ఫేమస్ చేయాలి..?

-నా నోట్లో నోరు పెడితే నీ గురించి కూడా చెబుతా

-ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేయింగే

-ఆలు లేదు.. సూలు లేదు.. కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా అధికార కలలు కంటున్నారు

-ఇతరులపై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలి

-కవిత వ్యాఖ్యలపై రఘునందన్ రావు ఘాటు విమర్శలు

**సంగారెడ్డి, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి**

**జూన్ 08:**

ఎల్లలు తెలువని నాయకురాలు, ఏ ఎంపీ స్థానానికి ఎవరు ఎంపీగా ఉన్నారో కనీసం అవగాహన లేకుండా ఉన్న తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత ఏది పడితే అది మాట్లాడటం సబబు కాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో పటాన్‌చెరు, సంగారెడ్డిలో కవిత చేసిన వ్యాఖ్యలకు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, భారతీయ జనతా పార్టీ నాయకులుగా సాంప్రదాయాన్ని గౌరవించే వ్యక్తులుగా, ఆడబిడ్డకు గౌరవం ఇచ్చే సద్దుదేశంతో కవిత ఏమి మాట్లాడినా తాము మాత్రం మర్యాదగానే మాట్లాడుతామని స్పష్టం చేశారు. ఒక ఎంపీని పట్టుకొని ఎడిపడితే అది మాట్లాడుతాడు రఘునందన్ రావు అని కవిత చెప్పడాన్ని ఆక్షేపించారు. మీ నాన్న మాజీ సీఎం కేసీఆర్ కూడా "ఆంధ్రోళ్ల బిర్యానీ పెండ లేక ఉంటది" అని అన్నప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావని ప్రశ్నించారు. మీ అన్న, మీ నాన్న మీరు ఒర్లి నప్పుడు ఒడికి పోయావని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాము ఒర్లి నప్పుడు మంచిగానే అనిపించింది కానీ ఇప్పుడు మాట్లాడే ఒర్లి నట్టు అనిపిస్తుందా అని ప్రశ్నించారు. జహీరాబాద్ ఎంపీ ఎవరో కూడా కవితకు తెలియదని, తాను జహీరాబాద్ ఎంపీ కాదన్న సంగతి కూడా ఆమెకు తెలియదని ఎద్దేవా చేశారు. జహీరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ వస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎప్పుడూ చెప్పలేదని గుర్తు చేశారు. పదేళ్లు బీఆర్ఎస్ వాళ్లే బుల్లెట్ ట్రైన్ వస్తుందని ప్రచారం చేసుకొని ఇప్పుడు ఆ నెపం తమపై నెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. సంగారెడ్డిలో మాట్లాడేటప్పుడు మెదక్ ఎంపీ గురించి మాట్లాడాలని, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ గురించి తనను అడిగితే ఎలా అని ప్రశ్నించారు. కవితకు స్క్రిప్ట్ రాసిచ్చేవారు అక్కలతో రాసివ్వాలని ఎద్దేవా చేశారు. జహీరాబాద్‌లో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం నిమ్జ్ తెచ్చిందని గుర్తు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు, మీ నాన్న కేసీఆర్ ఏం పనులు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. సింగూర్ ప్రాజెక్ట్ గురించి 2014 ఎన్నికల్లో జోగిపేటలో జరిగిన సభలో కేసీఆర్ మాట్లాడుతూ సింగూర్ కట్ట మీద కుర్చీ వేసుకొని కూర్చుంటానని, అప్పుడు సింగూర్ ఎలా శుద్ధి కాదో చూస్తామని చెప్పారని గుర్తు చేశారు. అయితే తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఒక్కరోజు కూడా సింగూర్ కట్ట మీద కుర్చీ వేసుకొని కూర్చోలేదని విమర్శించారు. కేసీఆర్‌కు సింగూర్ కొర్రమీనులు తినే టైం లేదని, కానీ ఆంధ్రకు వెళ్లి రాయలసీమను రత్నాలసీమ చేస్తానని రోజా ఇంట్లో రొయ్యలు, చేపలు తిని వచ్చాడని విమర్శించారు. కవిత ఏడేళ్ల తర్వాత తెలంగాణ ఉద్యమంలోకి వచ్చిందన్నారు. ఈ రోజు సంగారెడ్డికి వచ్చి జగ్గారెడ్డి, దామోదర్ రాజనర్సింహ, రఘునందన్ రావు, హరీష్ రావును తిడితే వారు తిరిగి తిడుతే వార్తల్లో ఉండొచ్చనే ప్రయత్నం తప్ప ఎక్కడుంది టీఆర్ఎస్ అని ప్రశ్నించారు. ఎక్కడ పోటీ చేస్తావు, ఎక్కడ గెలుస్తావు అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి ఉచిత విద్య, ఉచిత వైద్యం ఇస్తామని చెప్పడం వెటకారంగా ఉందన్నారు. తెల్లాపూర్‌ను తెలంగాణ పురంగా మారుస్తానని ఇచ్చిన హామీ ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఉచిత విద్య, ఉచిత వైద్యం ఇవ్వకపోతే తెలంగాణ శాసనానికి కట్టేసి కొట్టండని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రఘునందన్ రావు బీఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కయ్యాడని కవిత చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఏ పూట ఓసీలో ఉండి మాట్లాడు తున్నారని విమర్శించారు. దుబ్బాక లో ఆరడుగుల బుల్లెట్‌ను ఓడగొట్టింది రఘునందన్ రావేనని గుర్తు చేశారు. నీకు, నీ బావకు ఏమన్నా ఉంటే మీరు మాట్లాడుకోండి, మధ్యలో నన్నెందుకు లాగుతున్నావని ప్రశ్నించారు. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో మెదక్ జిల్లాలో ఒక్క జిల్లా పరిషత్ సమావేశానికి కూడా హాజరు కాలేదని విమర్శించారు. ఐదు కోట్ల ప్రభుత్వ సొమ్ముతో బస్సు కొన్న మీ నాన్న ఒక్కరోజైనా మెదక్ పర్యటన చేశారా అని ప్రశ్నించారు. కవిత నువ్వు ఎమ్మెల్యేవా, ఎంపీవా? నిన్ను మేమెందుకు తిట్టాలి, నిన్ను ఎందుకు ఫేమస్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి బిడ్డగా మెదక్ జిల్లాకు ఎప్పుడైనా వచ్చావా? మెదక్ జిల్లా అభివృద్ధిలో నీ పాత్ర ఏంటని ప్రశ్నించారు. నా నోట్లో నోరు పెడితే నీ గురించి కూడా చెబుతానని అన్నారు. రఘునందన్ రావు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పనిచేస్తాడని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మరి నువ్వు ఎవరితో కలిసి పనిచేస్తున్నావు, జాగృతి పెట్టినప్పుడు ఎలా ఉన్నావు, ఇప్పుడు ఎలా ఉన్నావు అని ప్రశ్నించారు. లాలూచీ రాజకీయాలు మీ కుటుంబ సభ్యులు చేశారని, తాము కాదని విమర్శించారు. రాయపోలు పోలీస్ స్టేషన్ ఎందుకు కట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని తాను ఓడించానని అన్నారు. ఇకపై సంగారెడ్డికి వచ్చి తన గురించి మాట్లాడితే "ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేయింగే" అంటూ హెచ్చరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తావా అంటూ ఎద్దేవా చేశారు. "ఆలు లేదు, సూలు లేదు, కొడుకు పేరు సోమలింగం" అన్నట్టుగా ఇప్పుడే అధికారంలోకి వస్తానని కలలు కంటుందని విమర్శించారు..మీ కుటుంబంలో ఆస్తుల పంచాయతీ ఉంటే మీరే చూసుకోండి, మధ్యలో నన్ను లాగొద్దని హెచ్చరించారు. ఒకవేళ మెదక్ జిల్లా అభివృద్ధి చెందలేదని కవిత ఆరోపిస్తే దానికి మొదటి ముద్దాయి కేసీఆరేనని మండిపడ్డారు. ఎందుకంటే 1985 నుంచి 2001 వరకు ఉమ్మడి మెదక్ జిల్లాలో వరుసగా ఎమ్మెల్యేగా ఉన్నది కేసీఆరేనని గుర్తు చేశారు. కొల్లూరు, పోచారం, సుల్తాన్‌పూర్ ఔటర్ రింగ్ రోడ్డుకు ఎందుకు సర్వీస్ రోడ్లు వేయలేదని ప్రశ్నించారు. ఇక ముందు ఇతరులపై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని కవితకు హితవు పలికారు.



# తృణమూల్ నేత జంగీర్ ఖాన్ అరెస్ట్

- దేశ సరిహద్దులు దాటుతుండగా పట్టివేత - ఖాన్‌పై పలు కేసులు నమోదు

**కోల్‌కతా,జూన్8 ( హైదరాబాద్ మిర్రర్ )**

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కలవరం సృష్టించిన తృణమూల్ కాంగ్రెస్ కీలక నేత జహంగీర్ ఖాన్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. గత కొన్ని రోజులుగా పోలీసుల కళ్లు గప్పి తప్పించుకు తిరుగుతున్న ఆయన్ను పశ్చిమ బెంగాల్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ సోమవారం తెల్లవారు జామున వ్యూహాత్మకంగా అదుపులోకి తీసుకుంది. దేశం దాటి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా నేపాల్ సరిహద్దు ప్రాంతంలో నిఘా వర్గాల పక్కా సమాచారంతో ఎస్టీఎఫ్ అధికారులు ఆయన ఆట కట్టించారు. జహంగీర్ ఖాన్‌పై బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లా ఫాల్తా పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద 7 క్రిమినల్ కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో ప్రధానంగా ఓటర్లను భయభ్రాంతు లకు గురిచేయడం, భూఅక్రమణలు, మహిళలను వేధించడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. తనపై నమోదైన వరుస కేసుల్లో పోలీసులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలని జహంగీర్ ఖాన్ గతంలో కలకత్తా హైకోర్టును ఆశ్రయించారు. మే 18న కోర్టు ఆయనకు తాత్కాలిక ఉపశమనం కల్పించి నప్పటికీ, తాజాగా ఆ రక్షణను న్యాయస్థానం ఉపసంహరించుకుంది. కేవలం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారాయనో, లేదా దీని వెనుక రాజకీయ కక్షసాధింపు ఉందనే పిటిషనర్ వాదనల ఆధారంగా క్రిమినల్ కేసుల్లో రక్షణను పొడిగించలేమని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. మే 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే తన క్లయింట్‌పై కావాలనే వరుస కేసులు పెట్టారని, ఇదంతా రాజకీయ పగతో జరుగుతున్న వేధింపులని జహంగీర్ ఖాన్ తరపు సీనియర్ న్యాయవాది కిషోర్ దత్తా కోర్టులో వాదించారు. అడిషనల్ అడ్వకేట్ జనరల్ రాజ్‌దీప్ మజుందార్ ఈ వాదనను గట్టిగా వ్యతిరేకించారు. మే 21న ఫాల్తా నియోజకవర్గంలో జరిగిన రీ-పోలింగ్‌లో ఖాన్ పాల్గొనేందుకు మాత్రమే గతంలో కోర్టు రక్షణ ఇచ్చిందని, మే 24న ఫలితాలు కూడా వచ్చేసినందున ఇక ఆ ప్రొటెక్షన్‌ను పొడిగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాగా, ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గ రీ-పోలింగ్ సమయంలో బెంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. టీఎంసీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి గట్టి షాక్ ఇస్తూ జహంగీర్ ఖాన్ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి తన నామినేషన్‌ను ఉపసంహరించు కున్నారు. ఫాల్తా ప్రాంత ప్రజల సంక్షేమం కోసమే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో ఆయన ప్రకటించారు. 'నేను ఫాల్తా బిడ్డను. ఇక్కడ ప్రశాంతత, అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నాను. మన ముఖ్యమంత్రి సువేందు అధికారి ఫాల్తా అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటిస్తున్నారు. అందుకే నేను ఈ రీ-పోలింగ్ రేస్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను' అని జహంగీర్ ఖాన్ పేర్కొనడం గమనార్హం. జహంగీర్ ఖాన్ నామినేషన్ ఉపసంహరణపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. బీజేపీ ప్రభుత్వం తమ నేతలపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చిందని, టీఎంసీ పార్టీ కార్యాలయాలపై దాడులకు తెగబడి భయభ్రాంతులకు గురిచేయడం వల్లే ఖాన్ ఎన్నికల నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని ఆరోపించింది. ఏదేమైనా, కోర్టు రక్షణ కోల్పోయిన కొద్దిరోజులకే ఈ కీలక నేత నేపాల్ బోర్డర్‌లో ఎస్టీఎఫ్ చేతికి చిక్కడం ఇప్పుడు బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తృణమూల్ కాంగ్రెస్ నేత, ఫాల్తా అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి జహంగీర్ ఖాన్ను పశ్చిమబెంగాల్ పోలీసుల ప్రత్యేక టాస్క్ ఫోర్స్ సోమవారం అరెస్ట్ చేసింది. జహంగీర్ ఖాన్ పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతం నుండి దేశం విడిచిపారిపోయేందుకు యత్నించాడని పోలీసులు పేర్కొన్నారు. ఏప్రిల్ 29న ఫాల్తాలో రెండవ దశ పోలింగ్ సమయంలో జహంగీర్ ఖాన్ పై అవతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎన్నికల సంఘం ఆ ఎన్నికను రద్దు చేసి, మే 21న తిరిగి పోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అయితే జహంగీర్ ఖాన్ పోటీ నుండి వైదొలిగి, పరారీలో ఉన్నాడు. ఫాల్తాలో జరిగిన రీపోలింగ్ లో బిజెపి అభ్యర్థి లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుచుకున్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జహంగీర్ ఖాన్ పై గ్రామస్థులు భూకబ్జా, దోపిడీ ఆరోపణలు చేశారు. పశ్చిమబెంగాల్ లో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత అరెస్ట్ అయిన టిఎంసి నేతల జాబితాలో జహంగీర్ ఖాన్ కూడా చేరారు. మాజీ ఎమ్మెల్యేలతో సహా పలువరు టిఎంసి నేతలను పోలీసులు అదుపులోకీ తీసుకున్నారు. 2026 మార్చిలో బాంబు పేలుడులో పాత్ర ఉందనే ఆరోపణలపై, గతవారం జాతీయ దర్యాప్తు సంస్థ మాజీ ఎమ్మెల్యే సౌకత్ మూలాను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.








## హీరోయిన్లను గ్రామరస్‌గా చూపడం అలవాటే

### ఇది టాలీవుడ్‌లోనే కొంచె తక్కువని చెప్పాలి జాన్వీకపూర్ పై ట్రోల్స్‌కు స్పందించిన నిత్యామీనన్

'పెద్ది' సినిమా విడుదలైన తర్వాత జాన్వీ కపూర్ పాత్ర చుట్టూ నెలకొన్న వివాదం ఇంకా చర్చనీయాంశం గానే కొనసాగుతోంది. సినిమాలో హీరోయిన్‌ను మరింత గ్లామరస్‌గా చూపించారంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తడంతో ఈ అంశం పెద్ద చర్చకు దారి తీసింది. పలువురు నెటిజన్లు, సినీ ప్రముఖులు దర్శకులను ప్రశ్నిస్తుండగా, మరికొందరు జాన్వీ కపూర్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ వివాదంలో ఇప్పటికే నటీమణులు ఆషికా రంగనాథ్, డింపుల్ హాయతి సహా పలువురు హీరోయిన్లు స్పందించి, హీరోయిన్‌లను విమర్శించడం కంటే దర్శకులను ప్రశ్నించాలని అభిప్రాయపడ్డారు. తాజాగా ఈ అంశంపై నటి నిత్యా మీనన్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. హీరోయిన్‌లను కేవలం గ్లామర్ కోణంలో చూపించడం ఒక్క తెలుగు సినీ పరిశ్రమకే పరిమితం కాదని, దాదాపు అన్ని చిత్ర పరిశ్రమల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఆమె అన్నారు. హీరోయిన్‌లను గ్లామర్ డాల్స్‌లా చూపించడం టాలీవుడ్‌లోనే ఎక్కువగా జరుగుతుందనడం సరైన అభిప్రాయం కాదు. ప్రతి ఇండస్ట్రీలోనూ ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. ప్రేక్షకులను ఆకర్షించడానికి గ్లామర్ అవసరమనే భావనతో కొంతమంది దర్శకులు, నిర్మాతలు వ్యవహరిస్తున్నారు. సినిమాలు మరింత కమర్షియల్ అవుతున్న కొద్దీ కొన్ని సందర్భాల్లో హద్దులు దాటే పరిస్థితులు ఏర్పడుతున్నాయని నిత్యా మీనన్ పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో కేవలం దర్శకులనే తప్పుబట్టడం సరైంది కాదని కూడా ఆమె అభిప్రాయపడ్డారు. కొంతమంది హీరోయిన్లు గ్లామర్ పాత్రలను స్వీకరించడానికి సిద్ధంగా ఉంటారు.

## పెద్దిలో మంచి పాత్రను చేశా

### జాన్వీని ట్రోల్ చేయడం తగదన్న జగపతిబాబు



'పెద్ది' బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమాలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు జగపతిబాబు తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రంలో 'అప్పలసూరి' పాత్రలో నటించిన జగపతిబాబు, 'పెద్ది' తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన సినిమా అని పేర్కొన్నారు. మధ్యలో ఎన్నో సినిమాలు చేసినప్పటికీ, ఈ సినిమా విడుదల కోసం ప్రత్యేకంగా ఎదురుచూశానని తెలిపారు. చిత్రం విడుదల తర్వాత ఒక ప్రముఖ దర్శకుడు తనకు ఫోన్ చేసి, 'ఇంత గొప్ప పాత్ర చేసినా మీ గురించి పెద్దగా చర్చ జరగడం లేదు. ఇదే పాత్రను మరో భాష నటుడు చేసి ఉంటే ఇప్పటికే ఎన్నో అవకాశాలు వచ్చేవని చెప్పినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీలో నటులకు లభించే గుర్తింపు గురించి కూడా జగపతిబాబు మాట్లాడారు. 'చాలా సందర్భాల్లో పరభాష నటులకు ఎక్కువ గౌరవం దక్కుతుంది. నేను ఇతర భాషల్లో పని చేసినప్పుడు కూడా అలాంటి ఆదరణను చూశాను. అయితే నాకు దానిపై ఎలాంటి అసంతృప్తి లేదు. కానీ 'పెద్ది' కోసం నేను ఎంత కష్టపడ్డానో నాకు తెలుసు' అని అన్నారు. షూటింగ్ సమయంలో తన పాత్రకు వచ్చిన స్పందనను గుర్తుచేసుకుంటూ, ప్రతి సన్నివేశం పూర్తయిన తర్వాత యూనిట్ సభ్యులు చప్పట్లు కొట్టేవారని చెప్పారు. సినిమా కోసం నా శక్తి మేరకు పనిచేశాను. అందుకే ఈ పాత్రకు మరింత గుర్తింపు రావాలని కోరుకోవడంలో తప్పేమీ లేదు. ఈ సినిమా కోసం నేను నా ప్రాణం పెట్టాను. అందుకే గుర్తింపు అడిగే హక్కు నాకు ఉంది. మిగతా సినిమాల విషయంలో నేను ఎప్పుడూ ఇలా మాట్లాడలేదు అని స్పష్టం చేశారు. ఇక 'పెద్ది'లో హీరోయిన్ జాన్వీ కపూర్ పాత్రపై సోషల్ మీడియాలో వస్తున్న విమర్శల గురించి కూడా జగపతిబాబు స్పందించారు. నటీనటులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ చేయడం సరికాదని అన్నారు. జాన్వీ కపూర్ తనకు అప్పగించిన పాత్రను దర్శకుడు చెప్పిన విధంగానే చేసింది. ఒక పాత్ర లేదా కొన్ని సన్నివేశాలు ప్రేక్షకులకు నచ్చకపోవచ్చు. కానీ దాని కోసం నటిని వ్యక్తిగతంగా విమర్శించడం సరైంది కాదు. కొన్నిసార్లు మంచి ఉద్దేశంతో చేసిన అంశాలు కూడా ప్రేక్షకుల వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు. అంతమాత్రానికే ఒక ఆర్టిస్టును మానసికంగా ఇబ్బంది పెట్టేలా ట్రోల్ చేయడం మంచిది కాదు. ఈ విషయంలో నేను పూర్తిగా జాన్వీకి మద్దతు ఇస్తానని చెప్పారు.








## బాలకృష్ణపై భోలా బాలయ్య గీతం విడుదల

పని చేసేవాళ్లని ప్రపంచం ఇష్టపడుతుంది. పని చేయడమన్నా, సమాజ సేవ అన్నా బాలకృష్ణకు ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది. ఆయన అభిమానులు ఆ విషయాన్నే స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేస్తుండడం అభినందనీయం అన్నారు ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను. ఆయన ముఖ్య అతిథిగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో భోళా బాలయ్య... పాట ఆవిష్కరణ వేడుక జరిగింది. అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజుని పురస్కరించుకుని ఆయన వ్యక్తిత్వంపై రూపొందిన గీతమిది. పాట విడుదల అనంతరం బోయపాటి శ్రీను మాట్లాడుతూ 'తెరపై మంచి చేసే హీరోని చూసి వెళ్లిపోవడం కాదు. ఆయన చేసిన ఆ మంచిని స్ఫూర్తిగా తీసుకోవాలి. బాలకృష్ణ అభిమానులు ఆ దిశగానే సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బాలకృష్ణ అంటే ఏమిటో నేను ఇప్పటికే సినిమాలతో చూపించా. ఆయన అభిమానులు ఏటా పుట్టినరోజు వేడుకని ఓ పండుగలా చేసుకుంటారు. భోళా బాలయ్య పాట చాలా బాగుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె. హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు అనంతపురం జగన్, గీత రచయిత దివాకర్ అమిలినేని, గాయకుడు కరీముల్లా, సంగీత దర్శకుడు ఈశ్వర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది కలెక్షన్ల సునామీ 300 కోట్ల వసూళ్లకు చేరువలో వసూళ్లు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ప్రదర్శన కొనసాగిస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే రికార్డు స్థాయి వసూళ్లు సాధిస్తున్న ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా కలెక్షన్ల వర్షం కురిపిస్తూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. విడుదలైన మొదటి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా రూ.135.36 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఆ తర్వాత రెండో రోజు రూ.46.44 కోట్లు, మూడో రోజు రూ.54.90 కోట్లు రాబట్టిన ఈ చిత్రం, తొలి మూడు రోజుల్లోనే రూ.236.7 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటింది. ఆదివారం కూడా అదే జోరు కొనసాగించిన 'పెద్ది' మొదటి వీకెండ్ ముగిసే సరికి ప్రపంచవ్యాప్తంగా రూ.292.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేస్తూ, సినిమాను 'బాక్సాఫీస్ ఛాంపియన్'గా అభివర్ణించింది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అమెరికా, ఆస్ట్రేలియా, యూకే వంటి కీలక మార్కెట్లలో రామ్ చరణ్‌కు ఉన్న క్రేజ్ మరోసారి ఈ వసూళ్ల ద్వారా స్పష్టమైంది. నాలుగు రోజుల్లోనే దాదాపు రూ.300 కోట్లకు చేరువైన ఈ సినిమా, వీక్‌డేస్‌లో కూడా ఇదే స్థాయిలో కలెక్షన్లు కొనసాగిస్తే త్వరలోనే రూ.500 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ 'అచ్చియమ్మ' పాత్రలో నటించారు. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ కీలకమైన కోచ్ పాత్రలో కనిపించగా, జగపతిబాబు 'అప్పలసూరి'గా, దివ్యేందు శర్మ మరో ముఖ్యమైన పాత్రలో నటించారు.



## రామాయణంలో భాగం కావడం అదృష్టం: కాజల్

సినీప్రియులందరి దృష్టి ప్రస్తుతం 'రామాయణ' మీదే ఉంది. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోన్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్.. రాముడి పాత్రలో, సీతగా సాయి పల్లవి నటిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. విలక్షణ నటుడు యశ్.. రావణుడిగా కనిపించనున్నారు. ఆయన సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆమె ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఓ అవార్డు వేడుకకు హాజరైన కాజల్ ఈ సినిమా గురించి మాట్లాడారు. తన కెరీర్లోనే ఇలాంటి బిగ్ ప్రాజెక్ట్ చేయడం మొదటిసారి అని అన్నారు. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. భారీ స్థాయిలో 'రామాయణ' రానుంది. గతంతో నితేశ్ తివారీఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. 5వేల సంవత్సరాలకు పైగా కోట్లాది హృదయాలను పాలిస్తున్న ఈ ఇతిహాసాన్ని తెర పైకి తీసుకురావడానికి దశాబ్దం నుంచి అన్వేషణ ప్రారంభించాం. మా చిత్రబృందం ఈ చిత్రం కోసం విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తూనే ఉంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగాన్ని విడుదల చేయబోతున్నాం' అని అన్నారు. ఈ ఏడాది దీపావళికి మొదటి భాగం విడుదల కానుంది.

## గీతూమోహన్ దాస్‌కు టాక్సిస్ బృందం విషెస్




యశ్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'టాక్సిక్' ..ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం దర్శకురాలి పుట్టినరోజు సందర్భంగా షూటింగ్‌లో గీతూకు సంబంధించిన బీటీఎస్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. 'గుండెకు హత్తుకునేలా ఉన్న ప్రతి దృశ్యం వెనుక, మాటల కంటే మౌనమే ఎక్కువగా మాట్లాడిన ప్రతి క్షణం వెనుక.. ఆమె ఉంది' అని పేర్కొన్నారు. కియారా అద్వానీ, నయనతార కథానాయికలు.



# చరిత్ర సృష్టించిన భారత్

**భారత్ చేతిలో చిత్తుచిత్తుగా ఓడిన అప్ఘనిస్థాన్.. ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో భారీ విజయం!భారత స్పిన్‌కు అఫ్గాన్ ఆటగాళ్లు కాకావికాలంతొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకు ఆలౌట్‌రెండో ఇన్నింగ్స్‌లో 112 పరుగులకే ప్యాకప్ఏడు వికెట్లతో సత్తాచాటిన మానవ్ సుతార్ నిప్పులు చెరిగిన కుల్దీప్, వాషింగ్టన్ సుందర్**

ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఏకైక టెస్టులో అప్ఘనిస్తాన్ జట్టు చిత్తు చిత్తుగా ఓడింది. తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకు ఆలౌట్ అయిన అప్ఘన్.. రెండో ఇన్నింగ్స్‌లో 112 పరుగులకే ముగించింది. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 564/8 పరుగులు చేయడంతో.. ఈ టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టెస్టుతో డెబ్యూ చేసిన మానవ్ సుతార్ ఓవరాల్‌గా ఏడు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు. భారత్ – అప్ఘనిస్తాన్ మధ్య జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. మూడు రోజుల్లో ముగిసిన ఈ టెస్టులో టీమిండియా ఆధిపత్య ధోరణి ప్రదర్శించింది. ఆరంభం నుంచి ఏకపక్షంగా సాగిన ఈ టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. డబ్ల్యూటీసీ ఛాంపియన్ షిప్ 2025 –27లో టీమిండియాకు ఈ విజయం చాలా సపోర్ట్ ఇవ్వనుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ టెస్టులో మూడో రోజు అప్ఘనిస్థాన్ రెండుసార్లు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో 113/5తో మూడో రోజు ఆట మొదలుపెట్టిన అప్ఘనిస్థాన్.. మొదటి సెషన్‌లోనే 152 పరుగులకే ఆలౌట్ అయింది. ఫాలో ఆన్ ప్రారంభించిన అప్ఘనిస్థాన్ లంచ్ బ్రేక్‌కి ముందు ఎలాంటి వికెట్లు కోల్పోలేదు. లంచ్ బ్రేక్ తర్వాత టీమిండియా పేసర్ మొహమ్మద్ సిరాజ్ తొలి వికెట్ తీసుకోగా.. ఆ తర్వాత వాషింగ్టన్ సుందర్ అప్ఘనిస్థాన్ బ్యాటర్లను పెవిలియన్‌కు క్యూ కట్టించాడు. ఓపెనర్ సెడికుల్లా అటల్ క్రీజులో ఉన్నంత సేపు కొంచెం పోరాడిన అప్ఘనిస్థాన్ ఆ తర్వాత నుంచి కుప్పకూలింది. దాంతో మూడో రోజు ఆట మిగిలుండగానే అప్ఘనిస్థాన్ కేవలం 112 పరుగులకే ఆలౌట్ అయింది. అప్ఘనిస్థాన్ బ్యాటర్లలో సెడికుల్లా అటల్ 42, రహ్మానుల్లా గుర్బాజ్ 24, రహ్మత్ షా 13 పరుగులు చేయగా.. మిగతా అందరూ సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ బాట పట్టారు. భారత బౌలర్లలో సుందర్ 4, కుల్దీప్ 3, మానవ్ సుతార్ 1, సిరాజ్ 1 వికెట్ పడగొట్టారు. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 127 ఓవర్లు ఆడి 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి డిక్లేర్ ఇచ్చింది.

## టెస్ట్ డెబ్యూ లోనే మానవ్ సుతార్ హిస్టారికల్ రికార్డ్..






ఇండియా వర్సెస్ అఫ్గానిస్తాన్ ఏకైక టెస్ట్ మ్యాచ్ సెకండ్ డే ఆటలో ఒక వండర్‌ఫుల్ సీన్ కనిపించింది. టీమిండియా యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ డెబ్యూ మ్యాచ్ లోనే అద్భుతమైన ఇంపాక్ట్ చూపించాడు. న్యూ చండీగఢ్ లోని ముల్లాన్‌పూర్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టీ టైమ్ కంటే జస్ట్ ముందే బాల్ ను సుతార్ కు ఇచ్చాడు. క్రీజులోకి వచ్చిన ఈ 23 ఏళ్ల యంగ్ ప్లేయర్ కేవలం నాలుగు బాల్స్ లోనే తన టాలెంట్ ఏంటో ప్రూవ్ చేసుకున్నాడు.మానవ్ సుతార్ వేసిన ఫస్ట్ ఓవర్ ఫోర్త్ బాల్ కు అఫ్గాన్ ఓపెనర్ అబ్దుల్ మాలిక్ స్వీప్ షాట్ కొట్టడానికి ట్రై చేశాడు. అయితే బాల్ టాప్ ఎడ్జ్ అయి గాల్లోకి లేవగా, బ్యాక్‌వర్డ్ స్క్వేర్ లెగ్ నుంచి మొహమ్మద్ సిరాజ్ ముందుకు డైవ్ చేస్తూ ఒక షార్ప్ క్యాచ్ ను అందుకున్నాడు. ఈ వికెట్ పడగానే టీమిండియా ప్లేయర్స్ అందరూ సుతార్ ను హగ్ చేసుకుంటూ గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సాలిడ్ బ్రేక్‌థ్రూతో సుతార్ తన కెరీర్ లోనే మర్చిపోలేని మెమరబుల్ మూమెంట్ ను సొంతం చేసుకున్నాడు. ఇండియా టెస్ట్ క్రికెట్ హిస్టరీలో డెబ్యూ మ్యాచ్ లోనే ఫస్ట్ ఓవర్ లో వికెట్ తీసిన ఎనిమిదో ఇండియన్ క్రికెటర్ గా మానవ్ సుతార్ సరికొత్త రికార్డ్ క్రియేట్ చేశాడు. దాదాపు 8 దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ అరుదైన క్లబ్ లో ఇంతకుముందు మొంటు బెనర్జీ (1948), మనోహర్ హార్డికర్ (1958), వామన్ కుమార్ (1961), చేతన్ శర్మ (1984), డబ్ల్యూవీ రామన్ (1988), నిలేష్ కుల్కర్ణి (1997), టిను యోహానన్ (2001) మాత్రమే ఉన్నారు. 2001 లో ఇంగ్లాండ్ పై టిను యోహానన్ ఈ ఫీట్ సాధించిన తర్వాత మళ్లీ 25 ఏళ్ల వరకు ఏ ఇండియన్ బౌలర్ కూడా ఫస్ట్ ఓవర్ లో వికెట్ తీయలేదు. ఆ రికార్డును సుతార్ ఇప్పుడు రిపీట్ చేశాడు. స్పిన్ ఆల్ రౌండర్ హర్ష్ దూబేను పక్కన పెట్టి మానవ్ సుతార్ ను టీమ్ లోకి తీసుకోవడం పర్ఫెక్ట్ డెసిషన్ అని సుతార్ నిరూపించాడు. మ్యాచ్ స్టార్ట్ కావడానికి ముందు సీనియర్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ చేతుల మీదుగా సుతార్ టెస్ట్ క్యాప్ నంబర్ 319 ను అందుకున్నాడు. 2021 లో అక్షర్ పటేల్ డెబ్యూ చేసిన తర్వాత టీమిండియా తరఫున టెస్ట్ ఫార్మాట్ లో ఎంట్రీ ఇచ్చిన ఫస్ట్ స్పెషలిస్ట్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ గా మానవ్ సుతార్ నిలిచాడు.




## బౌలర్లు అలసిపోకపోవడంతోనే ఫాలో ఆన్ ఆడించాం
## టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్

తమ బౌలర్లు అలసిపోకపోవడంతోనే అఫ్గానిస్థాన్‌ను ఫాలో ఆన్ ఆడించామని టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ప్రస్తుతం భారత టెస్ట్ టీమ్ సంధి దశలో ఉందని, పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ విభాగంలో మార్పులు ఉంటాయని చెప్పాడు. ముల్లాన్‌పూర్ వేదికగా సోమవారం ముగిసిన ఏకైక టెస్ట్‌లో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల భారీ తేడాతో అఫ్గాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన గిల్.. ఇది సంపూర్ణ విజయమని తెలిపాడు. ‘ఇది ఒక సంపూర్ణమైన విజయం. మూడు విభాగాల్లో రాణించాం. అందుకే ఈ విజయం చాలా సంతోషాన్నిచ్చింది. వాతావరణం చాలా వేడిగా ఉంది. లంచ్‌కు ముందు లేదా మొదటి డ్రింక్స్ విరామం తర్వాతే వారిని ఆలౌట్ చేస్తే.. మా బౌలర్లు అలసిపోకుండా ఉన్నారో లేదో చూసి ఫాలో–ఆన్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఒకవేళ అలా కాకపోతే.. మేం ఒక రెండు సెషన్ల పాటు బ్యాటింగ్ చేసి.. చివర్లో అఫ్గాన్‌కు బ్యాటింగ్ అప్పగించాలని అనుకున్నాం. కానీ మాకు వేగంగా వికెట్లు దక్కాయి. దాంతో మ్యాచ్‌పై పట్టు సాధించాం. అలాగే మా ఫాస్ట్ బౌలర్లు బౌలింగ్ చేసిన తీరు కూడా అద్భుతం. మేం ఫాలో–ఆన్ ఇచ్చినప్పుడు సిరాజ్ కీలకమైన వికెట్ అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ప్రసిద్ధ్ మూడు ముఖ్యమైన వికెట్లు తీశాడు.మానవ్ సుతార్, వాషింగ్టన్, కుల్దీప్‌ల నైపుణ్యం, నాణ్యతపై మాకు ఎలాంటి సందేహం లేదు.


## టీమిండియాపై నోరుపారేసుకున్న ఖుష్‌దిల్ షా



దాయాది జట్లు భారత్, పాక్ దేశాల మధ్య జరిగే క్రికెట్ సమరం కేవలం ఆట మాత్రమే కాదు.. అది కోట్ల మంది అభిమానుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న ఓ మహా సంగ్రామం. ఇలాంటి హై-వోల్టేజ్ మ్యాచ్‌ల గురించి ఏ చిన్న వివాదాస్పద కామెంట్ వచ్చినా అది క్షణాల్లో సంచలనంగా మారుతుంది. తాజాగా పాకిస్థాన్ ఆల్‌రౌండర్ ఖుష్‌దిల్ షా భారత్–పాక్ మ్యాచ్‌లపై చేసిన కొన్ని వివాదాస్పద కామెంట్లు క్రికెట్ ప్రపంచంలో కొత్త చర్చకు తెరలేపాయి. భారత్‌తో జరిగే మ్యాచ్‌లలో అంపైరింగ్ నిర్ణయాలతో పాటు చాలా విషయాలు భారత జట్టుకే అనుకూలంగా వెళ్తాయంటూ ఆయన సంచలన ఆరోపణలు చేశాడు.ఓ పాడ్‌కాస్ట్‌లో తన తోటి ఆటగాడు అబ్బాస్ అఫ్రిదితో కలిసి మాట్లాడిన ఖుష్‌దిల్ షా, భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌ల సమయంలో ఉండే ఒత్తిడి, భావోద్వేగాల గురించి పంచుకున్నాడు. “భారత్‌తో మ్యాచ్ అంటే ఇరువైపులా ఎమోషన్స్ వేరే లెవెల్‌లో ఉంటాయి. ప్రారంభంలో తీవ్రమైన ఒత్తిడి ఉన్నప్పటికీ, మ్యాచ్ సాగుతున్న కొద్దీ అది తగ్గిపోతుంది. మా కాలంలో మేము కూడా భారత్‌ను ఓడించాము, మంచి పోటీ ఇచ్చాము” అని ఖుష్‌దిల్ పేర్కొన్నాడు.అయితే ఈ చర్చ సాగుతుండగానే ఖుష్‌దిల్ షా సోషల్ మీడియాలో చర్చనీయాంశమైన ఓ కామెంట్ చేశాడు. “భారత్‌తో మ్యాచ్ జరిగేటప్పుడు మైదానంలో చాలా విషయాలు వారికే అనుకూలంగా మారుతాయి. అంపైరింగ్ నిర్ణయాలు కూడా భారత్‌కే ఫేవరెట్‌గా వస్తాయి. అంతెందుకు, డ్రెస్సింగ్ రూమ్‌కు సంబంధించిన కొన్ని నిర్ణయాలు, అలాగే మ్యాచ్‌ల నిర్వహణ సైతం వారి ఇష్టప్రకారమే జరుగుతున్నట్లు అనిపిస్తుంది” అని ఖుష్‌దిల్ షా ఆరోపించాడు. అయితే తన ఆరోపణలకు మద్దతుగా ఆయన ఎలాంటి నిర్దిష్ట ఉదాహరణలను లేదా మ్యాచ్ సంఘటనలను ప్రస్తావించలేదు. ఈ వివక్షలన్నింటినీ అధిగమించి పాకిస్థాన్ భారత్‌పై గెలిచినప్పుడు ఆ విజయాలు ఇచ్చే మజానే వేరని అన్నాడు.ఈ పాక్ క్రికెటర్ కామెంట్లపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌పై భారత్ సాధిస్తున్న వరుస విజయాల నిరాశతోనే ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారని భారత అభిమానులు కొట్టిపారేస్తుండగా.. కొంతమంది పాక్ అభిమానులు మాత్రం ఖుష్‌దిల్‌కు మద్దతు తెలుపుతున్నారు. గత కొన్నేళ్లుగా భారత్, పాకిస్థాన్‌పై తిరుగులేని రికార్డును కలిగి ఉంది. 2022 సెప్టెంబర్ తర్వాత పాకిస్థాన్‌తో జరిగిన వరుస 6 మ్యాచ్‌లలోనూ టీమిండియానే విజయం వరించింది. వన్డేల్లో సైతం 2017 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్థాన్ భారత్‌ను ఓడించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఖుష్‌దిల్ షా చేసిన కామెంట్స్ క్రికెట్ వర్గాల్లో మరింత దుమారం రేపుతున్నాయి.

## గెలుపే నా టార్గెట్..

**నా కెప్టెన్సీ నాదే.. ఎవరి మాట నేను వినను**
**ముంబై స్ట్రీట్ క్రికెట్ నుంచి చాలా నేర్చుకున్నా..**
**టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్**



ఇండియా టీ20 టీమ్ కొత్త కెప్టెన్ గా శ్రేయాస్ అయ్యర్ అఫీషియల్ గా అనౌన్స్ అయ్యాడు. సెలెక్షన్ కమిటీ మీటింగ్ లో 31 ఏళ్ల అయ్యర్ ను ఈ పొజిషన్ కు ఎంపిక చేశారు. మార్చి నెలలో ఇండియాకు టీ20 వరల్డ్ కప్ అందించి సక్సెస్ ఫుల్ గా నిలిచిన సూర్యకుమార్ యాదవ్ ప్లేస్ లో అయ్యర్ బాధ్యతలు తీసుకోబోతున్నాడు. ఈ కొత్త రెస్పాన్సిబిలిటీ పై శ్రేయాస్ అయ్యర్ స్పందిస్తూ, కెప్టెన్ అయ్యాను కదా అని తన పర్సనాలిటీ ని మార్చుకోవాల్సిన అవసరం లేదని చెప్పాడు. ఎవరి నీడలోనో ఉండటానికి తాను ఇష్టపడనని, ముంబై లో కఠినమైన క్రికెట్ ఎన్విరాన్ మెంట్ లో పెరిగిన పాత శ్రేయాస్ లాగే ఉంటానని స్పష్టం చేశాడు. ముంబై లో పెరగడం వల్ల చిన్నప్పటి నుంచి ఛాలెంజ్ లను ఫేస్ చేయడం అలవాట అయిందని అయ్యర్ ఒక ఈవెంట్ లో గుర్తు చేసుకున్నాడు. అక్కడ క్రికెట్ క్రేజ్ చాలా ఎక్కువని, స్ట్రీట్ లో ఆడే ప్రతి

Printed, published and edited by Makam Gangadhar H. No. 11-5-565, Bhagyalaxmi Towers, Venkateswara Colony, saroornagar, Ranga Reddy Dist. 500 035. T. GOwened by Makam Gangadhar and Printed at Ratna Graphics, H. No. 2-3-703/7, Tirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500013 T. G.H. No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Rangareddy Dist. 500 035. T. G. Editor & Managing Director : Makam Gangadhar +919393446188, PRGI No. TGTEL/2026/A1889